E-mail: jplipo@hsbc.co.in
Investor Grievance E-mail: investorgrievance@hsbc.co.in
Website: www.business.hsbc.co.in
Contact Person: Harsh Thakkar/ Harshit Tayal
SEBI Registration No.: INM000010353

ICICI Securities Limited
Appasaheb Marathe Marg, Prabhadevi, Mumbai - 400 025
Maharashtra, India
Tel: +91 22 6807 7100
E-mail: jioplatforms.ipo@icicisecurities.com
Investor Grievance E-mail: customercare@icicisecurities.com
Website: www.icicisecurities.com
Contact Person: Ramesh Vaswana / Soumavo Sarkar
SEBI Registration No.: INM000011179

IIFL Capital Services Limited
(formerly known as IIFL Securities Limited)
24th Floor, One Lodha Place
Senapati Bapat Marg, Lower Parel (West), Mumbai - 400 013
Maharashtra, India
Tel: +91 22 4646 4728
E-mail: jio.ipo@iiflcap.com
Investor Grievance E-mail: ig.ib@iiflcap.com
Website: www.iiflcapital.com
Contact Person: Gaurav Mittal/ Pawan Kumar Jain
SEBI Registration No.: INM000010940

Jefferies India Private Limited
Level 16, Express Towers
Nariman Point, Mumbai - 400 021, Maharashtra, India
Tel: +91 22 4356 6000
E-mail: Jio.Platforms.IPO@jefferies.com
Investor Grievance E-mail: jipl.grievance@jefferies.com
Website: www.jefferies.com
Contact Person: Akshat Shah/ Meghna Biju
SEBI Registration No.: INM000011443

JM Financial Limited
7th Floor, Cnergy, Appasaheb Marathe Marg
Prabhadevi, Mumbai - 400 025, Maharashtra, India
Tel: +91 22 6630 3030
E-mail: jpl.ipo@jmfl.com
Investor Grievance E-mail: grievance.ibd@jmfl.com
Website: www.jmfl.com
Contact Person: Prachee Dhuri
SEBI Registration No.: INM000010361

J.P. Morgan India Private Limited
J.P. Morgan Towers
Off C.S.T Road, Kalina, Santacruz (East),
Mumbai - 400 098 Maharashtra, India
Tel: +91 22 6157 3000
E-mail: JIO_IPO@jpmorgan.com
Investor Grievance E-mail: investorsmb.jpmipl@jpmorgan.com
Website: www.jpmipl.com
Contact Person: Shivam Goel/ Rishank Chheda
SEBI Registration No.: INM000002970

SBI Capital Markets Limited
1501, 15th Floor, A & B Wing, G Block,
Parinee Crescenzo, Bandra Kurla Complex,
Bandra (East), Mumbai - 400 051 Maharashtra, India
Tel: +91 22 4006 9807
E-mail: jio.ipo@sbicaps.com
Website: www.sbicaps.com
Investor Grievance E-mail: investor.relations@sbicaps.com
Contact Person: Krithika Shetty/ Prashant Patankar
SEBI Registration No.: INM000003531

UBS Securities India Private Limited
Unit 2901, Level 29, Altimus,
Dr. GM Gokhale Marg /
Pandurang Budhkar Road,
Worli, Mumbai - 400 018, Maharashtra, India
Tel: +91 22 6155 6000
E-mail: OL-jioipo@ubs.com
Website: www.ubs.com/indiaoffers
Investor Grievance E-mail: igbmindia@ubs.com
Contact Person: Vidhit Patni
SEBI Registration No.: INM000013101

360 ONE WAM Limited
360 ONE Centre, Kamala City
Senapati Bapat Marg, Lower Parel (West),
Mumbai - 400 013 Maharashtra, India
Tel: +91 22 4031 7000
Email: jioplatforms.ipo@360.one
Investor Grievance E-mail: mbinvestorcomplaints@360.one
Website: www.360.one
Contact Person: Devesh Patkar
SEBI Registration No.: INM000012801

REGISTRAR TO THE ISSUE

KFin Technologies Limited
Selenium Tower-B, Plot No. 31 & 32, Gachibowli,
Financial District, Nanakramguda, Serilingampally
Hyderabad - 500 032, Telangana, India
Tel: + 91 40 6716 2222/ 1800 309 4001
E-mail: jioplatforms.ipo@kfintech.com
Investor Grievance E-mail: einward.ris@kfintech.com
Website: www.kfintech.com
Contact Person: Williams R
SEBI Registration No.: INR000000221

Company Secretary
Ms. Savithri Parekh

Compliance Officer
Mr. Venkataraman Ramachandran

TC-22, 5th Floor, A Wing, Reliance Corporate Park,
Thane Belapur Road, Ghansoli,
Navi Mumbai 400 701Maharashtra, India
Tel: +91 22 7967 0000
E-mail: jpl.investorrelations@jio.com

Investors may contact the Company Secretary or Compliance Officer or the Registrar to the Issue in case of any pre-Issue or post-Issue related grievances including non-receipt of letters of Allotment, non-credit of Allotted Equity Shares in the respective beneficiary account, non-receipt of refund orders or non-receipt of funds by electronic mode, etc. For all Issue related queries and for redressal of complaints, investors may also write to the BRLMs.

Continued on next page...

...continued from previous page.

AVAILABILITY OF THE RHP:

Investors are advised to refer to the RHP and the section titled **"Risk Factors"** on page 30 of the RHP, before applying in the Issue. A copy of the RHP is made available on website of SEBI at **www.sebi.gov.in**, websites of the Stock Exchanges i.e. BSE Limited and National Stock Exchange of India Limited at **www.bseindia.com** and **www.nseindia.com**, respectively, and on the website of the Company at **https://www.jio.com**; and on the websites of the BRLMs, i.e. **Kotak Mahindra Capital Company Limited** – https://investmentbank.kotak.com; **Morgan Stanley India Company Private Limited** – https://www.morganstanley.com/india; **BofA Securities India Limited** – https://business.bofa.com/bofasindia; **Axis Capital Limited** – www.axiscapital.co.in; **BNP Paribas** – www.bnpparibas.co.in; **Citigroup Global Markets India Private Limited** – www.citigroup.com/global/about-us/global-presence/india/regulatory-disclosures-investment-banking; **CLSA India Private Limited** – www.india.clsa.com; **DAM Capital Advisors Limited** – www.damcapital.in; **Goldman Sachs (India) Securities Private Limited** – www.goldmansachs.com; **HDFC Bank Limited** – www.hdfc.bank.in; **HSBC Securities and Capital Markets (India) Private Limited** – www.business.hsbc.co.in; **ICICI Securities Limited** – www.icicisecurities.com; **IIFL Capital Services Limited** – www.iiflcapital.com; **Jefferies India Private Limited** – www.jefferies.com; **JM Financial Limited** – www.jmfl.com; **J.P. Morgan India Private Limited** – www.jpmipl.com; **SBI Capital Markets Limited** – www.sbicaps.com; **UBS Securities India Private Limited** – www.ubs.com/indiaoffers; **360 ONE WAM Limited** – www.360.one;.

AVAILABILITY OF THE ABRIDGED PROSPECTUS:

A copy of the abridged prospectus is made available on the website of the Company, the BRLMs and the Registrar to the Issue at **https://www.jio.com/platforms/** ; **Kotak Mahindra Capital Company Limited** – https://investmentbank.kotak.com; **Morgan Stanley India Company Private Limited** – https://www.morganstanley.com/india; **BofA Securities India Limited** – https://business.bofa.com/bofasindia; **Axis Capital Limited** – www.axiscapital.co.in; **BNP Paribas** – www.bnpparibas.co.in; **Citigroup Global Markets India Private Limited** – www.citigroup.com/global/about-us/global-presence/india/regulatory-disclosures-investment-banking; **CLSA India Private Limited** – www.india.clsa.com; **DAM Capital Advisors Limited** – www.damcapital.in; **Goldman Sachs (India) Securities Private Limited** – www.goldmansachs.com; **HDFC Bank Limited** – www.hdfc.bank.in; **HSBC Securities and Capital Markets (India) Private Limited** – www.business.hsbc.co.in; **ICICI Securities Limited** – www.icicisecurities.com; **IIFL Capital Services Limited** – www.iiflcapital.com; **Jefferies India Private Limited** – www.jefferies.com; **JM Financial Limited** – www.jmfl.com; **J.P. Morgan India Private Limited** – www.jpmipl.com; **SBI Capital Markets Limited** – www.sbicaps.com; **UBS Securities India Private Limited** – www.ubs.com/indiaoffers; **360 ONE WAM Limited** – www.360.one; Registrar to the Issue, **KFin Technologies Limited** – www.kfintech.com , respectively.

AVAILABILITY OF BID CUM APPLICATION FORMS:

Bid cum Application Forms can be obtained from the Registered and Corporate Office of **JIO PLATFORMS LIMITED**, **Tel**: +91 22 7967 0000; BRLMs: **Kotak Mahindra Capital Company Limited,** Telephone: +91 22 4336 0000; **Morgan Stanley India Company Private Limited,** Telephone: +91 22 6118 1000; **BofA Securities India Limited,** Telephone: +91 22 6632 8000; **Axis Capital Limited,** Telephone: +91 22 4325 2183; **BNP Paribas,** Telephone: +91 22 3370 4000; **Citigroup Global Markets India Private Limited,** Telephone: +91 22 6175 9999; **CLSA India Private Limited,** Telephone: +91 22 6650 5050; **DAM Capital Advisors Limited,** Telephone: +91 22 4202 2500; **Goldman Sachs (India) Securities Private Limited,** Telephone: +91 22 6616 9000; **HDFC Bank Limited,** Telephone: +91 22 3395 8233; **HSBC Securities and Capital Markets (India) Private Limited,** Telephone: +91 22 6864 1289; **ICICI Securities Limited,** Telephone: +91 22 6807 7100; **IIFL Capital Services Limited,** Telephone: +91 22 4646 4728; **Jefferies India Private Limited,** Telephone: +91 22 4356 6000; **JM Financial Limited,** Telephone: +91 22 6630 3030; **J.P. Morgan India Private Limited,** Telephone: +91 22 6157 3000; **SBI Capital Markets Limited,** Telephone: +91 22 4006 9807; **UBS Securities India Private Limited,** Telephone: +91 22 6155 6000; **and 360 ONE WAM Limited,** Telephone: +91 22 4031 7000; **Syndicate Members: HDFC Securities Limited** Tel: +91 2230753400, **Investec Capital Services (India) Private Limited** Tel: + 91 2268497400, **JM Financial Services Limited** Tel: +91 22 6136 3400, **Kotak Securities Limited** Tel: +91 2242858484, **SBICAP Securities Limited** Tel: +91 22 6943 2521, **Sharekhan Limited** Tel: +91 22 6750 2000, **360 ONE Capital Market Private Limited** ***(Formerly known as Batlivala & Karani Securities India Private Limited)*** Tel: + 91 022 40317000 / +91 022 40076000 **and 360 ONE Distribution Services Limited** Tel: 9321332882 and at the select locations of the Sub-syndicate Members (as given below), SCSBs, Registered Brokers, RTAs and CDPs participating in the Issue. Bid cum Application Forms will also be available on the websites of BSE and NSE and the Designated Branches of SCSBs, the list of which is available at websites of the Stock Exchanges and SEBI.

Sub-Syndicate Members:

Almondz Global Securities Ltd, Ambit Capital Limited, Ambit Private Limited, Amrapali Capital & Finance Services Limited, Anand Rathi Share & Stock Brokers Limited, Anand Share Consultancy, ANS Pvt Limited, Asit C Mehta Financial Services Limited, Asit C Mehta Investment Intermediates Limited, Axis Securities Limited, Bajaj Financial Securities Limited, Bob Capital Markets Limited, Centrum Broking Limited, Centrum Capital Advisors Limited, Centrum Finverse limited, Centrum Wealth Management Ltd, Choice Equity Broking Private Limited, Dalal & Broacha Stock Broking Pvt Limited, DB(International) Stock Brokers Ltd, Eureka Stock & Share Broking Services Ltd, G Raj & Co. (Consultants) Limited, Globe Capital Market Limited, IDBI Capital Market Services Limited, Inga Ventures Pvt Ltd, Innovate Securities Pvt Limited, Intensive Fiscal Services Private Limited, Jhaveri Securities, Jobanputra Fiscal Services Private Limited, Kalpataru Multiplier Limited, Kantilal Chhaganlal Securities Pvt.Ltd, Keynote Capitals Limited, KJMC Capital Market Services Limited, Lakshmishree Investment & Securities Pvt Limited, LKP Securities Limited, Marwadi Shares & Finance Ltd, Mehta Equities Limited, Monarch Networth Capital Limited, Motilal Oswal Financial Services Limited, Motilal Oswal Securities Limited, Nextbillion Technology Private Limited, Nirmal Bang Securities Pvt Limited, Nuvama Wealth and Investment Limited (Edelweiss Broking Limited), Nuvama Wealth Management Limited, Pantomath Financial Services Limited, Patel Wealth Advisors Pvt Limited, Paytm, Prabhudas Lilladher Pvt Limited, Pravin Ratilal Share & Stock Brokers Limited, Religare Broking Limited, Religare Securities Limited, Rikhav Securities Ltd, RR Equity Brokers Private Limited, SMC Global Securities Limited, Standard Chartered Securities, Sundae Capital, Sunidhi Securities & Finance Ltd, Sushil Financial Services Pvt. Ltd., Systematix Shares & Stocks (India) Limited, Tanna Financial Services, Tradebulls Securities Private Limited, Trust Securities Limited, Viren M Shah, YES Securities (India) Limited, Zerodha

Escrow Collection Banks: Axis Bank Limited and ICICI Bank Limited

Refund Banks: Axis Bank Limited and ICICI Bank Limited

Public Issue Account Banks: Kotak Mahindra Bank Limited and State Bank of India

Sponsor Banks: Axis Bank Limited, ICICI Bank Limited, Kotak Mahindra Bank Limited and State Bank of India

UPI: UPI Bidders can also bid through UPI mechanism

Jio Platforms Limited has provided a toll free number to address any queries related to the Issue.

Toll free number: 1800 309 4001

You may also address your queries related to the Issue by typing **'Hi'** or **'Hello'** on

WhatsApp to 7977222222

For JIO PLATFORMS LIMITED
On behalf of the Board of Directors

Sd/-
Ms. Savithri Parekh
Company Secretary

Place : Mumbai, Maharashtra
Date : October 21, 2026

All capitalised terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the RHP.

Jio Platforms Limited is proposing, subject to receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offering of its Equity Shares and has filed the RHP with RoC on October 14, 2026. The RHP is made available on the website of SEBI at www.sebi.gov.in, on the websites of the Stock Exchanges, i.e. BSE at www.bseindia.com and NSE at www.nseindia.com, on the website of the Company at www.jio.com and on the respective websites of the BRLMs. Any potential investors should note that investment in equity shares involves a high degree of risk, and for details relating to such risk, please see the section titled **"Risk Factors"** on page 30 of the RHP. Potential investors should not rely on the DRHP filed with SEBI and the Stock Exchanges for making any investment decision and should instead rely on the RHP, as filed with the RoC, for making investment decisions.

This announcement is not an offer of securities for sale in the United States or elsewhere. This announcement has been prepared for publication in India only and is not for publication or distribution, directly or indirectly, in or into the United States. The Equity Shares offered in the Issue have not been and will not be registered under the U.S. Securities Act of 1933, as amended (**"U.S. Securities Act"**) or any state securities laws in the United States, and unless so registered, may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and applicable state securities laws in the United States. Accordingly, the Equity Shares are being offered and sold (i) in the United States solely to "qualified institutional buyers" (as defined in Rule 144A under the U.S. Securities Act) in transactions exempt from, or not subject to, the registration requirements of the U.S. Securities Act, or (ii) outside the United States in "offshore transactions," as defined in, and in reliance on Regulation S under the U.S. Securities Act and the applicable laws of the jurisdictions where such offers and sales occur. There will be no public offering of Equity Shares in the United States.

3 లక్షలకు పైగా అమెరికా వీసాల రద్దు

>> కేవలం అమెరికాలో బిడ్డకు జన్మనిచ్చి, తద్వారా ఆ శిశువుకు పుట్టుకతోనే అమెరికా పౌరసత్వం సంపాదించే లక్ష్యంతో ప్రయాణించడాన్ని బెర్త్ టూరిజంగా పరిగణిస్తారు. ఇలాంటి కార్యకలాపాలను ప్రోత్సహించే లేదా పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ అంశంపై దృష్టి సారించేందుకు ప్రత్యేకంగా ఒక టాస్క్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ పిగాట్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలతో పోలిస్తే ట్రంప్ పరిపాలనలో వీసాల రద్దు ప్రక్రియ చాలా వేగంగా జరుగుతోందని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే, మోసాలకు పాల్పడే, లేదా దేశ భద్రతకు భంగం కలిగించే వీసాదారుల పట్ల తమ ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

వర్షాలకు నో ఛాన్స్!

>> అంచనా వేసింది. ఈ నెల 15న నైరుతి రుతుపవనాలు వైదొలగడంతో ప్రధాన వర్షాకాలం ముగిసింది. అయితే, ఈశాన్య రుతుపవనాల ప్రవేశం, రాబోయే వారాల్లో తెలంగాణలో కొంత వర్షం కురిసే అవకాశం ఉందని తొలుత అంచనా వేసింది. ఇక తెలంగాణ అభివృద్ధి ప్రణాళికా సంఘం నివేదిక ప్రకారం, జూన్ 1 నుంచి ఈ నెల 15 మధ్య రాష్ట్రంలో సాధారణంగా కురవాల్సిన 795.7 మిల్లీమీటర్లకు బదులుగా 615.8 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. దీంతో వర్షపాతంలో 23 శాతం లోటు ఏర్పడింది. అలాగే హైదరాబాద్‌లో సాధారణంగా కురవాల్సిన 700.2 మి.మీ. వర్షపాతానికి బదులుగా 458.5 మి.మీ. వర్షపాతం నమోదైంది, దీంతో జిల్లాలో 35 లోటు ఏర్పడింది. ఈ నెల నుండి డిసెంబర్ వరకు విస్తరించి ఉండే ఈశాన్య రుతుపవనాలు, నైరుతి రుతుపవనాలు ఉపసంహరించుకున్న తర్వాత ఆగ్నేయ భారతదేశానికి ముఖ్యమైన వర్షపాత వనరుగా మారతాయి. అయితే, తమిళనాడుతో పోలిస్తే తెలంగాణకు ఈశాన్య రుతుపవనాల ప్రభావం తక్కువ. టీఎస్‌డీపీఎస్ వర్షపాత శీతోష్ణస్థితి ప్రకారం, రాష్ట్రంలో అక్టోబర్-డిసెంబర్ నెలల్లో సుమారు 110.2 మి.మీ వర్షపాతం నమోదవుతుంది, ఇది దాని సాధారణ వార్షిక వర్షపాతం 923.8 మి.మీలో దాదాపు 12 శాతానికి సమానం. తెలంగాణలో ఈ నెలలో సాధారణ వర్షపాతం 90.1 మిల్లీమీటర్లు కాగా ఈ నెల 15 నాటికి రాష్ట్రంలో ఈ కాలానికి సాధారణంగా కురవాల్సిన 55.1 మిల్లీమీటర్లకు బదులుగా 59.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అయితే అక్టోబర్ 15న రాష్ట్రంలో సాధారణ రోజువారీ సగటు 2.4 మి.మీ వర్షపాతం నమోదు కాలేదు.

ఎస్‌బిఐలో భారీ సైబర్‌దాడి

>> సైబర్ నేరగాళ్లు పక్కాగా టార్గెట్ చేసి సర్వర్‌లో చొరబడి గంటల వ్యవధిలో 20 కోట్ల రూపాయలను దోచుకున్నారు. అంతకు ముందు ఇటువంటి దాడులు మరో మూడు ప్రైవేటు బ్యాంకులు, ఆర్థిక సంస్థలపైనా జరగగా వాటిలో 15 కోట్ల రూపాయలు దోపిడికి గురయ్యాయి. దీని తరువాత బ్యాంకుల్లో సర్వర్లను జాగ్రత్తగా మార్చడంతో సైబర్ దాడులు తగ్గాయి. ఇక తాజా విషయానికి వస్తే ఎస్‌బిఐని సైబర్ నేరగాళ్లు పక్కా పథకం ప్రకారం దాడికి ఎంచుకున్నట్లు సైబర్ నిపుణులు భావిస్తున్నారు. ఈ సైబర్ దాడిపై, డేటా లీక్ వార్తలపై ఎస్‌బిఐ కూడా స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఒ క ఫైలింగ్‌లో అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. డార్క్‌వెబ్‌లో సుమారు 3.75 లక్షల కస్టమర్ల రికార్డులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించ గా, ఇందులో 3897 మంది ఖాతాదారుల పూర్తి వ్యక్తిగత సమాచారం లీక్ అయినట్లు బ్యాంక్ తెలిపింది. లీక్ అయిన డేటాలో కస్టమర్ల పేర్లు, జెండర్, పుట్టిన తేదీలు, వ్యక్తిగత ఇ మెయిల్ ఐడీలు, చిరునామాలు, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లు, బ్యాంక్ బ్రాంచ్ వివరాలు, వారి ఇతరత్రా వ్య క్తిగత సమాచారం, లోన్ అప్లికేషన్లకు సంబంధించిన కొన్ని ఫైళ్లు ఉన్నట్లు ఎస్‌బిఐ పేర్కొంది. అక్టోబర్ 16నే ఎస్‌బిఐకి దీనికి సంబంధించిన స మాచారం అందింది. డిఫెన్స్ సైబర్ ఏజెన్సీ, ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఈఆర్‌టి) నుంచి బ్యాంకుకు హెచ్చరికలు అందాయి. ఈ క్రమంలోనే డార్క్ వెబ్‌లో ప్రత్యక్షమైన దాదాపు 3.75 లక్షల మంది కస్టమర్ల రికార్డుల్ని పరిశీలించగా, అందులో 3897 మంది వినియోగదారుల సున్నితమైన సమాచారం ఉన్నట్లు తేలింది. అయితే ఈ సైబర్ దాడి వల్ల బ్యాంక్ ప్రధాన బ్యాంకింగ్ కార్యకలాపాలు, ఇతర ఆర్థిక లావాదేవీలకు ఎలాంటి అంతరాయం కలగలేదని ఎస్‌బిఐ స్పష్టం చేసింది. ఇదిలావుండగా ఎస్‌బిఐ డేటా చోరీపై ఈ బ్యాంకులో ఖాతాలు కలిగిన వారు అప్రమత్తంగా వుండాలని సైబర్ నిపుణులు హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేసే వీలుందని వారు చెబుతున్నారు. ఈ డేటాను వాడి నేరగాళ్లు రుణాలకు దరఖాస్తు చేసే వీలుంటుందని, నకిలీ మెసేజ్‌లతో ప్రజలను మోసం చేసే వీలుందని, ఈ విషయంలో ఖాతాదారులు ఓటిపిల కోసం ఎవరైనా ఫోన్‌లు చేస్తే స్పందించవద్దని సై బర్ నిపుణులు చెబుతున్నారు.

వివక్షకు తావులేని సమానత్వ వ్యవస్థే రామరాజ్యం: ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 21: వివక్షకు తావులేని పాలన, న్యాయం, అందరికీ సమాన అవకాశాలు కల్పించే వ్యవస్థే రామరాజ్యం అని ప్రధానిమోడీ పేర్కొన్నారు. అధికారంలో ఉండటమంటే కేవలం పాలించడం మాత్రమే కాదని, ప్రజల సంక్షేమాన్ని నిర్ధారించడమే అసలైన లక్ష్యమని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఐపీ ఎక్స్‌టెన్షన్‌లో ఉన్న డీడీఏ ఉత్సవ్ మైదానంలో మంగళవారం నిర్వహించిన విజయదశమి వేడుకల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించిన రావణ దహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటారని ప్రధాని మోడీ మాట్లాడుతూ పేదలు, అణగారిన వర్గాల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఎలాంటి సంక్షోభం ఎదురైనా, సవాళ్లు ఎంత క్లిష్టంగా ఉన్నా ఇతరులపై ఆధారపడకుండా మన సామర్థ్యాన్ని గుర్తించి, మన వనరులపై నమ్మకంతో ముందుకు సాగాలని సూచించారు.

ఢిల్లీలో జరిగిన విజయదశమి వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

2028కి పోలీసుపోస్టులన్నీ భర్తీ

>> వుందని సిఎం కితాబుని చ్చారు. పోలీసులకు సర్కారు ఎల్లవేళలా అండగా వుంటుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర పోలీసు శాఖలో మహిళలకు పెద్దపీట వేశామని సిఎం తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసు అంటే చట్టాన్ని గౌరవించే వారి కేనని, చట్టాలను ఉల్లంఘించే వారి విషయంలో ఏమాత్రం కనికరం లేకుండా వుండాలని పోలీసులను సిఎం ఆదేశించారు. విధి నిర్వహణలో అ మరులైన పోలీసుల కుటుంబీకులకు హోదా ప్రకారం కోటి రూపాయలు అంతకు పైగా సహాయం అందిస్తున్నామని సిఎం తెలిపారు. విధి నిర్వ హణలో మరణించిన హోంగార్డులకు ఇస్తున్న ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను పది లక్షల రూపాయలకు పెంచాలని డిజిపి ఆనంద్‌ను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హోంగార్డుల వైద్యం కోసం మరింత సహాయం చేస్తామని సిఎం హామీ ఇచ్చారు. అంతకు ముందు అమరులు వారు అనే పుస్తకాన్ని సిఎం రే వంత్ రెడ్డి ఆవిష్కరించారు. సమావేశం ముగిసిన తరువాత రాష్ట్రంలో అమరులైన పోలీసు కుటు బీకులతో సిఎం కొద్దిసేపు మాట్లాడారు. వారి కి పోలీసు శాఖ తరపున జ్ఞాపికలు అందించడంతో పాటు అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చా రు. అనంతరం సమావేశంలో పాల్గొన్న విశ్రాంత పోలీసు ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ రెడ్డి కొద్దిసేపు మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల డిజి మహేష్ భగవత్‌తో పాటు సిటీ కొత్వాల్ సజ్జన్నార్, నిఘా విభాగం అధిపతి విజయ్ కుమార్, గ్రే హౌండ్స్ చీఫ్ అనిల్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

బుధవారం పోలీసు అమరుల కుటుంబాలకు సాయం అందజేస్తున్న సిఎంరేవంత్. చిత్రంలో డిజిపి ఆనంద్

పోస్టులు దీపావళిలోగా భర్తీ

>> ఉన్నప్పుడు అకుంఠిత దీక్షతో పనిచేసిన వారిని గుర్తించాలని వారు భావించారు. గవర్నర్ కోటాలో 3 స్థానాలు ఖాళీ కావడంతో మూడు సామాజికవర్గాల నుంచి ఎంపిక చేసి, తుది నిర్ణయం కోసం అధిష్ఠానానికి ప్రతిపాదిత జాబితా పంపాలని వారు అనుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా, గ్రాడ్యుయేట్ల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు మిగతా పార్టీల కంటే ముందే తాము అభ్యర్థులను ప్రకటించినందున ఆ ఇద్దరూ ప్రచారంలో నిమగ్నమయ్యారన్న అంశం కూడా చర్చకు వచ్చింది. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని గెలిపించుకోవాలని, ముఖ్యంగా గ్రాడ్యుయేట్ అభ్యర్థులను తిరిగి ఓటర్లుగా నమోదు చేయించడంవంటి అంశాలను పార్టీముఖ్య నేతలతో చర్చించాలని వారు నిర్ణయించారు.

దసరా ఉత్సవాల్లో సిఎం

>> దైవమైన చాముండేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని.. ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం మైసూరు రాజభవనం ఎదుట అత్యంత వైభవంగా నిర్వహించిన దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవాల్లో అత్యంత ప్రధాన ఘట్టమైన జంబూ సవారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తిగా వీక్షి ంచారు. అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్స వమూర్తిని దర్శించుకున్నారు. కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఈ ఊరేగింపులో పాల్గొన్నాయి. కర్నాటక నాడ హబ్బ (రాష్ట్ర పండుగ) ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయి. కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌తో పాటు ఎంతోమంది దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులతో కలిసి ఉత్సవాలను వీక్షించారు.

నీటి వాటాలపై ప్రతిష్టంభన

>> కృష్ణానదీ జలాల పంపిణీ అంశం మరోసారి కేఆర్ ఎంబీ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాల మధ్య నీటి వాటాలపై ఇటీవల జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. ఈనెల 26న జరిగే బోర్డు సమావేశంలో ఈ అంశంపై ప్రధానంగా చర్చ జరగనుంది. రెండు రాష్ట్రాలు తమ వాదనలను బలంగా వినిపించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటి వరకు 66, 34 నిష్పత్తిలోనే పంపకాలు జరగాలని ఏపీ అంటోంది. తెలంగాణ మాత్రం విభేదిస్తోంది. కృష్ణా బేసిన్ అధికంగా ఉన్నందున అందుకు అనుగుణంగా కేటాయింపులు జరగాలని అంటోంది. 70, 30 నిష్పత్తిన కృష్ణా జలాలు వినియోగించుకోవాలని తెలంగాణ కోరుతోంది. రెండు రాష్ట్రాల భిన్న వాదనల నేపథ్యంలో కేఆర్ఎంబీ సమావేశంలో జరగనున్న చర్చ కీలకం కానుంది. ఎల్‌నినో ప్రభావం, వర్షభావ పరిస్థితులు, జలాశయాల్లో కొద్దిపాటి ప్రవాహాల నేపథ్యంలో నీటి నిర్వహణ కీలకంగా మారింది. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ జలాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని త్రిసభ్య కమిటీ సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయించారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భవిష్యత్తు అవసరాలు, నీటి విడుదలకు సంబంధించిన అంశాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. సాగునీటి అవసరాలతోపాటు పట్టణాలు, గ్రామాల తాగునీటి అవసరాలను సమన్వయం చేసుకోవడం కూడా కీలకంగా మారింది. రెండు రాష్ట్రాల నీటి వినియోగం, విద్యుత్ ఉత్పత్తి అంశాలపై పరస్పరం అభ్యంతరాలు ఉన్నాయి. గతంలో కృష్ణా బోర్డుకు ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. దాంతో ప్రాజెక్టుల ద్వారా నీటి వినియోగం, ఇతర అభ్యంతరాలు కూడా చర్చకు వచ్చే అవకాశముంది. కృష్ణా, గోదావరి నదులపై నిర్మించిన, నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి రెండు రాష్ట్రాలు ఇప్పటికే బోర్డులకు ఫిర్యాదులు చేశాయి. ప్రాజెక్టుల అనుమతులు, నీటి వినియోగం, నిబంధనల అమలు వంటి అంశాలపై పరస్పరం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. బోర్డు సమావేశాల్లో ఆయా ఫిర్యాదులను ప్రస్తావించి, సంబంధిత అంశాలపై స్పష్టత కోరే అవకాశం ఉంది. ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతుల స్థితి, బోర్డుల పరిధి, రాష్ట్రాలు పాటించాల్సిన మార్గదర్శకాలు వంటి అంశాలపై కూడా సమావేశాల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. నదీ జలాల వినియోగాన్ని పర్యవేక్షించేందుకు టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు అంశం కూడా సమావేశాల్లో ప్రస్తావనకు రానుంది. గతంలో కొన్ని చోట్ల ఏర్పాటు చేసినప్పటికీ అందులో కొన్ని సరిగ్గా పనిచేయడం లేదు. వాటి స్థానంలో కొత్తగా ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయడంతో పాటు మరికొన్ని చోట్ల కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్లు ఉన్నాయి. దీంతో నదీ యాజమాన్య బోర్డు సమావేశాల్లో టెలీమెట్రీ పరికరాల ఏర్పాటు అంశంపై కూడా చర్చ జరగనుంది. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల నిర్వహణ, బడ్జెట్‌కు సంబంధించిన అంశాలు కూడా ప్రస్తావనకు రానున్నాయి. బోర్డులకు రెండు రాష్ట్రాల నుంచి రావాల్సిన నిధుల అంశంపై చర్చ జరగనుంది. ఈనెల 30న జరిగే గోదావరి బోర్డు సమావేశంలో పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్స్ అంశం కూడా ప్రస్తావకు వచ్చే అవకాశం ఉంది. పోలవరం ప్రాజెక్టు కారణంగా ఎగువ ప్రాంతాల్లో నీటి మట్టాలు, ముంపు ప్రభావం, సంబంధిత ప్రాంతాలపై పడే పరిణామాలపై గతంలోనే తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. అధ్యయనం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. ఆ మేరకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రాజెక్టు అథారిటీ గతంలో తెలిపింది. జీఆర్ఎంబీ సమావేశంలో ఆ అంశంపై మరోమారు చర్చ జరిగే అవకాశం ఉంది. వీటితోపాటు రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఇతర అంశాలు కూడా.. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాల్లో చర్చకు రానున్నాయి.

సూడాన్‌లో అంతర్యుద్ధం

>> మాలిలో ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధాలున్న ఉగ్రవాదుల దాడిలో 48 మంది మరణించినట్లు సమాచారం. ఆఫ్రికా దేశమైన సూడాన్, దక్షిణ సూడాన్ మధ్య వివాదాస్పద ప్రాంతమైన అబేయ్‌లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. అక్కడి అమియెట్ మార్కెట్‌లోని పెట్రోల్ బంక్ సమీపంలో డ్రోన్ దాడి జరిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. దాడి కారణంగా భారీ పేలుడు సంభవించి, మార్కెట్ ప్రాంతమంతా మంటలు వ్యాపించినట్లు సమాచారం. ఎత్తుగా ఎగసిపడిన మంటలు, పేలుడు ధాటికి ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో అనేక మంది తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, మృతుల సంఖ్య కనీసం 153కు చేరినట్లు వార్తలు పేర్కొంటున్నాయి.

25 % ఉచిత సీట్లు

>> బాలల హక్కుల పరిరక్షణ సంఘం వివరణ కోరడంతో తెలంగాణ పాఠశాల విద్యాశాఖ అధికారుల్లో స్పష్టమైన చలనం వచ్చింది. రాష్ట్రంలో గత ఏడాది ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో లేని 96 ఆవాసాల్లోని పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించారు. అయితే ఈ ఆదేశాల అమలు క్షేత్రస్థాయిలో తీవ్ర మందగమనంతో సాగుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారవర్గాల సమాచారం ప్రకారం 2025-26, 2026-27 విద్యా సంవత్సరాల్లో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 180 మంది విద్యార్థులకే ఉచిత ప్రవేశాలు దక్కడం పరిస్థితి తీవ్రతను చూపుతోంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ నిబంధనలను ఇప్పటికే సమర్థవంతంగా అమలు చేస్తున్నాయి. ఈ నెల 27న జరిగే కీలక విచారణ సందర్భంగా రాష్ట్రంలో విద్యాహక్కు అమలు తీరుపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని సుప్రీంకోర్టు ఎన్‌సీపీసీఆర్‌ను ఆదేశించింది. దీంతో అధికారులు త్వరలోనే ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్, పారదర్శక లాటరీ విధానం, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

ఎన్నికలకు బ్రేక్

>> కోర్టు ఆదేశాల తరువాత ఎస్ఇఓ అనిల్ చంద్ర పునేతా జిల్లా కలెక్టర్లుతో సమావేశమై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు 19 మున్సిపాలిటీ ఎన్నికలు జరుపవద్దని ఆదేశించారు. అయితే ఆయన నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీం ఆదేశాలు ఉండటం గమనించి, తాజా నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ సంస్థల ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్
: fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
22-10-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 262 పేజీలు: 10+4 వెల: 6.50

కరెంటు, నీటి పాడుపుపై ఊరూరా దండోరా 8
మాజీ సిఎం విజయన్‌కు సుప్రీం కోర్టులో ఊరట 9

మార్కెట్‌పై భారీగా డ్రోన్ దాడి
153 మంది మృతి

సూడాన్‌లో అంతర్యుద్ధం

ఖర్టూమ్, అక్టోబరు 21: సూడాన్‌లో అంతర్యుద్ధం మరింత భయానకంగా మారుతోంది. వివాదాస్పద అబేయ్ ప్రాంతంలోని అమియెట్ మార్కెట్‌పై జరిగిన డ్రోన్ దాడిలో కనీసం 153 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. మరోవైపు, >>4

3 లక్షలకు పైగా అమెరికా వీసాలు రద్దు

వాషింగ్టన్, అక్టోబరు 21: అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం వీసాల రద్దుపైమరింత దూకుడు చూపిస్తోంది. 2025 జనవరిలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇప్పటివరకు 3 లక్షలకు పైగా వీసాలను రద్దు చేసినట్లు అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది. నేర కార్యకలాపాలకు పాల్పడటం, ప్రజా భద్రతకు ముప్పు కలిగించడం, మోసపూరిత చర్యల ద్వారా ఇమ్మిగ్రేషన్ నిబంధనలను ఉల్లంఘించడం వంటి కారణాలతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు స్పష్టంచేశారు. రద్దుచేసిన వీసాలలో సుమారు 4,000వీసాలు బెర్త్ టూరిజంకు సంబంధించినవికావడం గమనార్హం. >>4

ఎపిలో మునిసిపల్ ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

13 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీల్లో అభ్యర్థుల జాబితాలు ప్రకటించవద్దని ఎస్ఇసి పునేఠా ఆదేశం

ఫిర్యాదులపై సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం నిర్ణయం

విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) తాత్కాలికంగా బ్రేక్ వేసింది. రాష్ట్రంలోని 100 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాలను ప్రకటించవద్దని అధికారులను ఆదేశించింది.సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఎస్ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అభ్యర్థుల జాబితాల ప్రకటనను నిలిపివేయాలని స్పష్టం చేసింది. తొలుత 19 ప్రాంతాల్లోనే ఆపాలని భావించినప్పటికి.. ఇప్పుడు మొత్తం 100 స్థానాల్లో నిలిపివేస్తున్నట్లు ఎస్ఈసీ ప్రకటించింది.మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై తదుపరి నిర్ణయాన్ని రేపు వెల్లడిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై ఉత్కంఠ నెలకొంది. ఎస్ఈసీ రేపు తీసుకోబోయే నిర్ణయంపై రాజకీయ వర్గాలు,ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.కాగా ఏపీ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో తలెత్తిన వివాదాలు, హింసాత్మక ఘటనలపై ఎస్ఈసీకి సుప్రీంకోర్టు బుధవారం ఉదయం కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. హింస జరిగిన 19మున్సిపాలిటీల్లో నామినేషన్ల గడువుపెంచడంతో పాటు ఈనెల 25వరకు అభ్యర్థుల తుది జాబితా ప్రకటించొద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఇక ఉదయం సుప్రీం >>4

2028కి పోలీసు పోస్టులన్నీ భర్తీ

అమరుల కుటుంబాలను ఆదుకొంటాం

దేశానికే ఆదర్శంగా ఈగల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలు

పోలీసు శాఖలో మహిళలకు పెద్దపీట

అమరవీరుల సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టో 21, ప్రభాతవార్త: ఫ్రెండ్లీ పోలీస్ బాధితులకు, చట్టాలను గౌరవించే వారికేనని, నేరగాళ్ల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహ రించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2028 నాటికి పోలీసు శాఖలోని అన్ని ఖాళీలను విడతల వారిగా పూర్తిగా భర్తీ చేస్తామని ఆయన తెలి పారు. పోలీసు అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఎల్లవేళలా అండగా వుంటుందని సిఎం హామీ ఇచ్చారు. నగరంలోని గోషామహల్‌లో బుధవారం జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి ఘన చరిత్ర వుందని అన్నారు. ఈ ఏడాది విధి నిర్వహణలో దేశ వ్యాప్తంగా 154 మంది పోలీసులు అమరులైతే తెలంగాణ నుంచి ముగ్గురు వున్నారని సిఎం తెలిపారు. తెలంగాణ పోలీసు శాఖ గురించి సిఎం చెబుతూ అనేక అంశాలలో మన పోలీసు శాఖ దేశంలో అగ్రగామిగా వుందని, ఇది రాబోయే రోజుల్లోనూ కొనసాగాలని కోరారు. రాష్ట్రంలో డ్రగ్స్, సైబర్ నేరాల నివారణకు వున్న ఈగల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో విభాగాలు అద్భుతంగా పనిచేస్తున్నాయని ఆయన కితాబునిచ్చారు. ఈరెండు వి భాగాలు నేడు దేశానికే ఆదర్శంగా వున్నాయని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటయ్యాక వెంటనే 16 వేల పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయగా ఇటీవల మరో 7437 కానిస్టేబుళ్ల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని, విడతల వారిగా 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని సిఎం తెలిపారు. ఇటీవలే 112 మంది డిఎస్‌పిలు శిక్షణ పూర్తి చేసుకుని ఉద్యోగాల్లో చేరారని, ఉమ్మడి పోలీసు విభాగంలో కూడా ఇంత పెద్ద బ్యాచ్‌లేదని సిఎం గుర్తు చేశారు. పోలీసులు ధైర్యంగా విధులు నిర్వహించాలని, ఎవరికి భయపడద్దని ఆయన సూచించారు. శాంతి భద్రతల విషయంలో పోలీసుల పనితీరు ఆమోఘంగా >>4



మైసూరులో బుధవారం జరిగిన దసరా వేడుకల్లో సిఎం రేవంత్ దంపతులు, కర్ణాటక సిఎం డికె తదితరులు

మైసూరు దసరా ఉత్సవాల్లో సిఎం రేవంత్

చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు21: కర్ణాటక రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే చారిత్రక మైసూరు దసరా ఉత్సవాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీస మేతంగా పాల్గొన్నారు. కర్ణాటక సంస్కృతి, సంప్రదా యాలు, ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలను వీక్షించేందుకు బుధవారం ముఖ్యమంత్రి మైసూరుకు చేరుకున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు ఈ వేడుకల్లో పాల్గొన్న ఆయన..ముందుగా మైసూరు ప్రజల ఆరాధ్య >>4

ప్రైవేటు బడుల్లో 25 % ఉచిత సీట్లు

తెలంగాణ పేద విద్యార్థులకు తీపికబురు

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: తెలంగాణలోని ఆర్థికంగా వెనుకబడిన, నిరుపేద కుటుంబాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించే దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. విద్యాహక్కు చట్టం సెక్షన్ 12(1)(సి) నిబంధనల ప్రకారం ప్రైవేటు బడుల్లో ఒకటో తరగతి లేదా ప్రీప్రైమరీ స్థాయిలో 25 శాతం సీట్లను బలహీన వర్గాల విద్యార్థులకు కేటాయించాల్సి ఉంది. ఈ వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించడం, జాతీయ >>4

ఎల్లూరు రిజర్వాయర్‌కు నీరు

నార్లాపూర్ నుంచి విడుదల చేసిన మంత్రి జూపల్లి

అదనంగా లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీరు

కొల్లాపూర్, అక్టోబరు 21,ప్రభాతవార్త : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టులపై నిరక్ష్యం చేశారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా వదిలేసిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు నీటిని విడుదల చేయాలని కోరడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు.నార్లాపూర్ నుంచి ఎల్లూరు రిజర్వాయర్‌లోకి మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి ఎల్లూరు రిజర్వాయర్ నుంచి 1000 క్యూసెక్కుల ద్వారా మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి నియోజకవర్గాల్లో అదనంగా లక్ష ఎకరాలకు సాగునీటి సదుపాయం కలగనుందని వివరించారు. సాగునీటితోపాటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. నార్లాపూర్ నుంచి ఏదుల వరకు కాలువల తవ్వకం, బ్రిడ్జిల నిర్మాణం సహా కీలక పనులు ఇంకా కొనసాగుతున్నాయని, అవి పూర్తికాకుండా నీటిని విడుదల చేస్తే ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. గతంలో అసంపూర్తిగా వదిలేసిన పనులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తోందని, క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోకుండా బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం సరికాదని అన్నారు. నార్లాపూర్ నుంచి ఏదుల వరకు కాలువల పనులు ఇంకా పూర్తికావాల్సి ఉందని మంత్రి స్పష్టం చేశారు. కాలువల నిర్మాణం పూర్తిచేసి నీటిని సజావుగా ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్ నుంచి ఏదుల వరకు చేపట్టాల్సిన పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిచేసి ఉంటే ప్రస్తుత పరిస్థితి ఎదురయ్యేది కాదని జూపల్లి అన్నారు. మూడో ప్యాకేజీలో పనులను అసంపూర్తిగా వదిలేయడం వల్లే ప్రస్తుతం వాటిని పూర్తిచేయాల్సి వస్తోందని విమర్శించారు. గతంలో నిలిచిపోయిన పనులను ప్రస్తుత ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని, కాలువల తవ్వకం, బ్రిడ్జిల నిర్మాణం కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ పనులు పూర్తయ్యేందుకు మరో 3నెలల సమయం పట్టే అవకాశం ఉందనితెలిపారు.మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోకుండా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని మంత్రి అన్నారు. నీటిని విడుదల చేయాలని కోరడం సులువేనని, అయితే ఆ నీరుకాలువల ద్వారా ఎక్కడికిచేరుతుందో కూడా ఆలోచించాలని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించి వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని సూచించారు. గాలి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. అసంపూర్తి పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

నార్లాపూర్ నుంచి నీటిని విడుదల చేస్తున్న మంత్రి జూపల్లి

ఎస్‌బిఐలో భారీ సైబర్ దాడి

3.75 లక్షల ఖాతాదారుల డేటా చోరీ, డార్క్ వెబ్‌లో ప్రత్యక్షం

రంగంలోకి దిగిన ఎన్‌సిఆర్‌పి, సైబర్ నిపుణుల బృందం

ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని నిపుణుల సూచన

హైదరాబాద్, అక్టో 21, ప్రభాతవార్త: దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో భారీ సైబర్ దాడి జరిగింది. బ్యాంకులో ఖాతాలు కలిగిన మూడు లక్షల 75 వేల మందికి సంబంధించిన పూర్తి వివరాలను దొంగిలించిన సైబర్ నేరగాళ్లు వీటిని ఇంటర్నెట్ లోని డార్క్ వెబ్‌లో వుంచడం సంచలనం రేపింది. ఈ నెల 15వ తేదీకి ముందుగానే జరిగిన ఈ దాడి దసరా పండగ రోజున అంటే మంగళ వారం నాడు గుర్తించారు. దీనిపై ఓవైపు ఎస్‌బిఐ విజిలెన్స్ బృందం విచారణ చేస్తుండగా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ నిపుణులు, సై బర్ నిపుణులు రంగంలో దిగి దర్యాప్తు చేబట్టారు. మరోవైపు కస్టమర్ల డేటా చోరీ వల్ల ఇప్పటికిప్పుడు ఎలాంటి ముప్పులేదని, బ్యాంకులో సా ధారణ లావాదేవీలకు కూడా ఇబ్బందులు లేవని ఎస్‌బిఐ ప్రకటించింది. ఈ ఘటనపై కేంద్రం కూడా తీవ్రంగా స్పందించి విచారణకు ఆదేశించింది.

దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలపై వరుసగా దాడులకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు ఎస్‌బిఐని టార్గెట్ చేయడం సంచలనం రేపింది. దే శంలో ఎక్కువ మంది ఖాతాదారులు కలిగిన జాతీయ బ్యాంకుగా ఎస్‌బిఐకి గుర్తింపు వుండడం తెలిసిందే. గతంలోనూ సైబర్ నేరగాళ్లు పలు బ్యాంకులను టార్గెట్ చేయడం విదితమే. ఇందులో హైదరాబాద్‌లోని ప్రముఖ సహకార బ్యాంకుగా వున్న మహేష్ బ్యాంకుపై ఐదేళ్ల క్రితం >>4



'ఈశాన్యం'లో వర్షాలకు నో ఛాన్స్!

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: అనుకూల వాతావరణ వ్యవస్థలు ఏర్పడితే తప్ప, తెలంగాణలో ఈశాన్య రుతుపవనాల సమయంలోచెప్పుకోదగ్గ వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ శాఖ వెల్లడించింది. హిందూ మహాసముద్ర ద్విధ్రువం (ఐఓడి) తటస్థంగా ఉండటంతో, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. జూన్ నుంచి రాష్ట్రంలో 23 శాతం వర్షపాత లోటు నమోదైంది. ఈ నెలలో గణనీయమైన వర్షపాతం కురవకపోతే ఇది 30% పెరగుతుందని >>4

నామినేటెడ్ పోస్టులు దీపావళిలోగా భర్తీ

గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ చర్చలు

హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: దీపావళి పండుగలోగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయా లని సిఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ నిర్ణయించారు. దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపేందుకు మంగళవారం మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి నివా సానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఇరువురూ నామినేటెడ్ పోస్టుల భర్తీతోపాటు ఇతర అంశాలపై కొంతసేపు చర్చించారు.దసరాలోగా కొన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని అనుకున్నా, ఓట్ల సవరణ ప్రక్రియ (సర్)పై పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొ నడం, ఢిల్లీ వెళ్లాల్సి రావడంతో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్ల ఎంపిక కసరత్తులో జాప్యం ఏర్పడిందని వారు చర్చించారు. సాధ్యమైనంత త్వరగా ఈ కసరత్తు పూర్తి చేసి, అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి, దీపావళి పండుగలోగా నియామకాలు చేయాలని వారు అభిప్రాయపడ్డారని పార్టీ వర్గాలు తెలిపాయి. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసే అంశంపైనా వారు చర్చించారు. ఆశావహులతోపాటు పార్టీ కష్టకాలంలో >>4

ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తెలంగాణ రక్షణ సేన

అభ్యర్థిని ప్రకటించిన కవిత 7

26న కృష్ణా, 30న గోదావరి బోర్డుల సమావేశం



నీటి వాటాలపై ప్రతిష్టంభన

70:30 నిష్పత్తిలో కృష్ణా జలాలు కోరుతున్న తెలంగాణ, విభేదిస్తున్న ఎపి

త్రిసభ్య కమిటీ సమావేశంలో కుదరని ఏకాభిప్రాయం

టెలిమెట్రీ పరికరాలు, జలవివాదాలపై తిరిగి చర్చలు

హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలకు సంబంధించిన అంశాలు మరోమారు చర్చనీయాంశం కానున్నాయి.కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగం, రాష్ట్రాల మధ్య నీటి వాటాలు, ప్రాజెక్టుల అనుమతులు, పరస్పర ఫిర్యాదులపై చర్చించేందుకు ఈ నెలలో రెండు కీలక సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 26వ తేదీన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, 30వ తేదీన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అధికారులు, ఇంజనీర్లు పాల్గొననున్నారు. ఇప్పటికే పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమావేశాల్లో జరిగే చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. >>4

వార్త

మనుషుల్ని యథాతథంగా అంగీకరించాలి. ఫలానా రకంగా ఉంటేనే అంగీకరిద్దాం అనికాదు.

- ఫ్రాంజ్ స్కూబర్ట్

చట్టం చట్రంలో చుట్టరికాలు!

మానవ సంబంధాలు నానాటికీ క్షీణిస్తున్న తరుణంలో, అనురాగాలు ఆస్తిపాస్తుల లెక్కల్లో కరిగిపోతున్న వేళ తెలంగాణ ప్రభుత్వం 'తల్లిదండ్రుల పోషణ, జవాబుదారీతనం, పర్యవేక్షణ చట్టం-2026' అమలు దిశగా 'వయోవృద్ధుల కమిషన్'ను ఏర్పాటు చేయడం సామాజిక విలువల పునరుద్ధరణకు పడిన కీలకమైన అడుగు. తల్లిదండ్రులు తమ జీవితకాల సంపాదనను పిల్లల భవిష్యత్తు కోసం వెచ్చిస్తారు. తమ అవసరాలను పక్కనపెట్టి పిల్లల చదువు, ఉద్యోగం,వివాహం, ఆస్తుల నిర్మాణం కోసం శ్రమిస్తారు. అయితే వృద్ధాప్యంలో అదే తల్లిదండ్రులు ఆర్థిక సహాయం కోసం పిల్లల ముందు చేతులు చాచాల్సిన పరిస్థితి ఏర్పడితే అది సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అంశం. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లిదండ్రుల పోషణకు సంబంధించిన చట్టం, సీనియర్ సిటిజన్స్ కమిషన్ ఏర్పాటు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పించడం, వారి గౌరవప్రదమైన జీవనానికి రక్షణ కల్పించడం. తల్లిదండ్రుల ఆర్థిక భద్రతకు చట్టమే దిక్కు. ఉద్యోగంలో స్థిరపడిన పిల్లలు తమపై ఆధారపడిన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, వారి జీతంలో కొంత భాగాన్ని తల్లిదండ్రులకు అందించే విధానం ఈ చట్టం ఉద్దేశం వృద్ధాప్యంలో వైద్య ఖర్చులు, మందులు, ఆహారం, నివాసం వంటి కనీస అవసరాల కోసం ఇతరులపై ఆధారపడాల్సిరావడం అనేక కుటుంబాల్లో కనిపించే సమస్య. ముఖ్యంగా తమ ఆస్తులను పిల్లల పేర్లకు బదిలీ చేసిన తర్వాత లేదా పదవీ విరమణతో ఆదాయం తగ్గిన తర్వాత కొందరు తల్లిదండ్రులు అసహాయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో కుటుంబ సభ్యుల నిర్లక్ష్యం కేవలం భావోద్వేగ బాధకే పరిమితం కాదు. అది జీవన ప్రమాణాలను, వైద్య సేవలను పొందే అవకాశాలను, వ్యక్తిగత స్వేచ్ఛను కూడా ప్రభావితం చేస్తుంది. సీనియర్ సిటిజన్స్ కమిషన్ వంటి సంస్థలు బాధితుల ఫిర్యాదులను పరిశీలించి, చట్టపరమైన పరిష్కారాలకు మార్గం చూపగలిగితే వృద్ధులకు వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. తల్లిదండ్రులను పోషించడం పిల్లల నైతిక బాధ్యత మాత్రమే కాకుండా, చట్టపరమైన బాధ్యత కూడా. అయితే చట్టాలు ఉన్నంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావు. బాధితులు ఫిర్యాదు చేయగలగాలి. అధికార యంత్రాంగం సకాలంలో స్పందించి, తీసుకున్న నిర్ణయాలు అమలయ్యేలా చూడాలి. తెలంగాణ చట్టంలో ఫిర్యాదుల పరిష్కారానికి 60రోజుల గడువు, అప్పీల్ వ్యవస్థ వంటి నిబంధనలు ఉన్నాయి. ఈ విధానం వృద్ధులకు సులభంగా అందుబాటులో ఉండటం అత్య వసరం. కార్యాలయాల చుట్టూ తిరగలేని వారు, డిజిటల్ పరిజ్ఞానం లేనివారు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వృద్ధులు కూడా సహాయం పొందగలిగేలా ఏర్పాట్లు చేయాలి. తల్లిదండ్రులకు డబ్బు సమకూర్చడం ప్రేమకు ప్రత్యామ్నాయం కాదు. వృద్ధులకు ఆర్థిక సహాయంతో పాటు ఆత్మీయత, గౌరవం, వైద్య సంరక్షణ, భద్రత కూడా అవసరం. జీతంలో కొంత భాగం బదిలీ అయి నంత మాత్రాన కుటుంబ సంబంధాలు మెరుగుపడతాయని చెప్పలేం. వారు లేకుంటే ఇవ్వక్కర లేదు కదా! అనే ధోరణికి తీసుకువెళ్తుంది. అందుకే చట్టపరమైన చర్యలతోపాటు కుటుంబ కౌన్సెలింగ్, సామాజిక అవగాహన, వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం, అవసరమైన చోట ఆశ్రయం, ఆరోగ్య సేవలు వంటి చర్యలు కూడా ఉండాలి. వృద్ధులను గౌరవించడం మన సంస్కృతి అయితే, వారికి భద్రత కల్పించడం సమాజపు బాధ్యత. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఆధారపడి అవమానాన్ని భరించాల్సిన పరిస్థితి రాకుండా చూడటమే ఈ చట్టం, కమిషన్ ముందున్న అసలైన సవాలు. తెలంగాణలో సీనియర్ సిటిజన్స్కమిషన్ ఏర్పాటు వృద్ధుల గౌరవం, ఆర్థిక భద్రత, హక్కుల పరిరక్షణకు సంబంధించిన బాధ్యతను గుర్తుచేసే పరిణామం. కుటుంబాల్లో ఉండే అంతర్గత వివాదాలు, ఆస్తి తగాదాల కారణంగా ఈ చట్టాన్ని ఆయుధంగా మలచుకునే అవకాశాలు లేకుండా కమిషన్ పారదర్శకమైన విచారణ జరపాల్సి ఉంటుంది. తెలంగాణలో వృద్ధ తల్లిదండ్రుల నిర్లక్ష్యం ఆర్థిక ఇబ్బందులు, ఆస్తుల వివాదాలపై 2025లో 2,505 నిర్వహణ కేసులు నమోదైనయి, 1,346 తల్లిదండ్రుల పోషణ కేసులు నమోదయ్యాయి. కొన్ని కేసులను అధికార్లు పరిష్కరించారు. వీటి పరిష్కారం విషయంలో అధికార్లు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తున్నదున కొన్ని కుటుంబాల మధ్య సఖ్యత ఏర్పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. తల్లిదండ్రుల పోషణ, బాధ్యతకు సంబంధించి తెలంగాణలోనే కాక హిమాచల్ప్రదేశ్, అసోంలలో ప్రత్యేక చట్టాలున్నాయి. ఎక్కడ ఏ పేరున ఎలాంటి చట్టం ఉన్నా వాటన్నిటి ధ్యేయం ఒకటే. 2007 నుంచే ఈ దేశంలో ఇలాంటి చట్టాలున్నా కుటుంబ సంబంధాలు, విలువలు క్షీణిస్తున్న సందర్భాల్లో తాజాగా అవి ప్రాముఖ్యత పొందాయి. 2017 ఇలాంటి చట్టంఉన్నప్పటికీ అమలుకు నోచుకోలేదు. తాజా చట్టం అమలు జరుగుతున్న కొద్దీ కొత్త కొత్త సమస్యల చిట్టా ఎదురవుతుంది. వేతనంలో కోత సిద్ధాంతం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పట్ల ప్రేమ అప్యాయతల వైపు కాకుండా కక్ష సాధింపు ధోరణిని పెంచే అవకాశం ఉంది. తెలంగాణ చట్టంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులే కాకుండా ప్రజా ప్రతినిధులను కూడా చేర్చడం విశేషం. దేశ కాలమాన పరిస్థితులు మారేకొద్దీ కుటుంబ సంబంధాలు కూడా మృగ్యమైపోతున్న సందర్భాల్లో ఇలాంటి చట్టాలు ఎన్నిఉన్నా తక్కువే. విద్యా వ్యవస్థలో నైతిక విలువలను పెంచడం ద్వారా పెద్దల ఎడల గౌరవ భావం, బాధ్యత కలిగించే ప్రబోధాలు అవసరం ఉంది.

ఎక్కడ ఉత్తమమైన క్రమశిక్షణ ఉంటుందో అక్కడ స్వతంత్రం పరిఢవిల్లుతుంది.



మహాత్మా గాంధీ

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చు గాని చివరకు మనిషిగా అతను మరణించి తీరాలి.

డేనియల్ వెబ్‌స్టర్

ప్రజావాక్కు

ఆహార కల్తీలను అంతం చేయాలి

మన నిత్యజీవితంలో వాడే అనేక ఆహార పదార్థాలు కల్తీకి గురవుతున్నాయి. మార్కెట్లో ఎక్కువగా కల్తీ జరిగే ముఖ్యవస్తువులనేకం. నీళ్లు, యూరియా, డిటర్జెంట్, స్టార్చ్, సింథటిక్ పాలుఇటుక పొడి, రంపపు పొడి, కృత్రిమ రంగులతో కారప్పొడిమెటానిల్ ఎల్లో,సీసం కలిపిన పసుపు పొడి ఎండిన బొప్పాయి గింజలు కలిపిన మిరియాలు అర్జిమోన్ నూనె, చౌకరకం మినరల్ ఆయిల్స్ లాంటివి కలిపిన నూనెలు,జంతువుల కొవ్వు,బంగాళాదుంప గుజ్జు కలిపిన నెయ్యి,చక్కెర పాకం,కార్న్ సిరప్‌లు కలిపిన తేనె చింతపిక్కల పొడి, పండ్లుత్వరగా పండడానికి కార్బైడ్, రంగు వాడటం వల్ల ఆహారం సహజ గుణం కోల్పోయి, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది.

- డా.డి.అప్పలనాయుడు, విజయనగరం

ఇంకెన్నాళ్లు ఈ జలవివాదాలు

దశాబ్దాలుగామనం కావేరీసంక్షోభాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వేసవిలో, తమిళనాడులో పంటలకు నీరు లేదని చెబుతూ, కావేరీ జల నిర్వహణ అథారిటీ లేదా సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు నీటిని విడుదల చేస్తున్నారు. మా మూడో పంట కూడా ఎండిపోతోంది, నీటిని విడుదల చేయమని చెప్పే తమిళనాడు ప్రభుత్వానికి, కర్ణాటకలో రెండే పంటలు పండినా అవి ఎండిపోయినా పర్వాలేదనే మనస్తత్వంలా కనిపిస్తుంది.ప్రస్తుతం,వర్షాలు లేకపోవడం వల్ల కర్ణాటక పై కరవు నీడ పడింది. రాబోయే రోజుల్లో ప్రజలు,పశువులుతాగునీటికొరతను ఎదుర్కొనే అవకాశం ఉంది. ముఖ్యంగా బెంగుళూరు నగరం కూడా రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి ఎదురుక్కునే పరిస్థితులు రావచ్చు.

- డి. వెంకటరెడ్డి, బెంగుళూరు

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం

భారత్‌లో సైబర్ నేరాలు రోజురోజుకూ ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. సుప్రీంకోర్టు ఇటీవల సైబర్ నేరాల నియంత్రణ ప్రభుత్వాల రాజ్యాంగబద్ధమైన బాధ్యత అనిస్పష్టంగా పేర్కొనడం అత్యంత సమయోచితమైన పరిణామం. డిజిటల్ పేమెంట్లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, యూపీఐ లావాదేవీలు విస్తరిస్తున్న వేళ, భద్రతా వ్యవస్థలు కూడా అదే స్థాయిలో బలోపేతం కావాలి. ఈ సైబర్ నేరాల ను అరికట్టాలంటే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలి.

- పి.సురేష్, విజయవాడ

వినియోగదారుల భద్రత ముఖ్యం

వాట్సాప్ ప్రతిపాదించిన యూజర్‌నేమ్ ఫీచర్‌పై దేశవ్యాప్తంగా జరుగుతున్న చర్చ ఒకకీలక అంశాన్ని వెలుగులోకి తెచ్చింది. వినియోగదారుల సౌలభ్యం ఎంత ముఖ్యమో, వారి భద్రత అంతకంటే ముఖ్యమనే విషయాన్ని ఈ వివాదం గుర్తు చేస్తోంది. ఫోన్ నంబర్‌కు బదులుగా యూజర్‌నేమ్ ఆధారంగా సంభాషించే అవకాశం కల్పించడం గోప్యతకు మేలు చేసినా, అదే సమయంలో నకిలీ గుర్తింపులు, వ్యక్తుల పేర్లను అనుకరించడం, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలకు అవకాశం కల్పిస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం భద్రతాపరమైన అంశాలపై వివరణ కోరుతూ జాగ్రత్త వైఖరిని అవలంబించడం సముచితమే. డిజిటల్ ఆర్థికవ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న భారతదేశంలో సామాజిక మాధ్యమ వేదికలు కేవలం చట్టపరమైన నిబంధనలను పాటించడం మాత్రమే కాకుండా, వినియోగదారుల రక్షణను తమ నైతిక బాధ్యతగా భావించాలి.

- జి.అశోక్, కరీంనగర్‌జిల్లా

విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలి

భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, దాని పూర్తి సామర్థ్యాన్ని అందిపుచ్చుకోవడానికి కొన్ని నిర్మాణాత్మక అడ్డంకులను తొలగించాల్సిన అవసరం ఉంది.విదేశీ సంస్థలు భారత్‌లో భౌతికంగా వ్యాపారాలను స్థాపించేందుకు ఇంకా అనేక అనుమతులు, నిబంధనలు దాటాల్సి వస్తోంది. విదేశీ పెట్టుబడులు అధికంగా ప్రైవేట్ ఈక్విటీ రూపంలోకి మళ్లడం కంటే ఉత్పాదక రంగాల్లో ప్రత్యక్ష పెట్టుబడులు పెరిగేలా వాతావరణాన్ని సులభతరం చేయాలి. ఇందుకోసం వ్యాపార నిబంధనలను సరళీకరించడం, అనవసరమైన అనుమతులను తగ్గించడం అవసరం.

- సి.సాయిరుత్విక్, నల్గొండ

హోటళ్లలో పరిశుభ్రత తప్పనిసరి

హోటళ్లలో రుచికరమైన ఆహారం తినాలని అందరికీ ఉంటుంది. కానీ ఆ ఆహారం ఎంత పరిశుభ్రంగా తయారవుతోంది, ఉపయోగించే పదార్థాలు తాజాగాఉన్నాయా అనే విషయాలను కూడా గమనించాలి. కొన్ని చోట్ల అపరిశుభ్ర వాతావరణంలో, నిల్వ చేసిన పదార్థాలతోఆహారం తయారవుతోంది. ఆహార తనిఖీలు జరుగుతున్నా, మంచి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని చెబుతున్నా, కొందరి తీరులో మాత్రం మార్పు కనిపించడం లేదు. హోటళ్ల, రెస్టారెంట్ల యాజమాన్యాలు కూడా తమ బాధ్యతను గుర్తించాలి.

- కె.రామారావు, హైదరాబాద్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మీ సలహా ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

వాతావరణ స్థిరత్వమే దేశాభివృద్ధికి పెట్టుబడి

పర్యావరణ దెబ్బల మధ్య కూడా అభివృద్ధి వేగాన్ని కొనసాగించగల ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే లక్ష్యం కావాలి. తక్షణ ఆర్థిక సంక్షోభాలకు స్పందించే సామర్థ్యాన్ని భారత్ గణనీయంగా పెంచుకుంది. ఇప్పుడు వాతావరణం వల్ల వచ్చే ఆర్థిక ప్రమాదాలను ముందుగానే గుర్తిం చే వ్యవస్థను కూడా బలోపేతం చేయాలి. అందుకు వాతావరణ సమాచారం, ఆర్థిక విధాన నిర్ణయాల మధ్య ఉన్న పరిపాలనా విభజనను తగ్గించాలి. పారిశ్రామిక ఉత్పత్తి గణాంకాలు ఆర్థికవ్యవస్థ ఈ రోజు ఎలా పనిచేస్తుందో చెబుతాయి. వాతావరణ ప్రమాద సూచీలు అది రేపు ఎంత వరకు తట్టుకోగలదో చెబుతాయి. ఈ రెండు సంకేతాలను కలిపి చదివే విధాన వ్యవస్థ భారత్‌కు అవసరం. రాబోయే కాలంలో దేశ ఆర్థిక వృద్ధి ఎంత వేగంగా పెరుగుతుందన్నదే కాదు. వాతావరణ దెబ్బలను ఎంత సమర్థంగా తట్టుకుని ఆ వేగాన్ని నిలబెట్టుకుంటుందన్నదే అసలైన పరీక్ష.

కింజరాపు అమరావతి

భారత ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామిక కార్యకలాపాలు బలంగా కనిపిస్తున్నా దాని అడుగున వాతావరణ ఒత్తిడి పెరుగుతోంది. పారిశ్రామిక ఉత్పత్తి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి సూచీలు ఆర్థిక ఆరోగ్యాన్ని కొంతవరకు మాత్రమే ప్రతిబింబిస్తాయి. కానీ మారుతున్న వాతావరణ పరిస్థితులు వ్యవసాయం, నీటి లభ్యత, ఆహార ధరలు, గ్రామీణ ఆదాయాలపై చూపుతున్న ప్రభావాన్నిఅవి పూర్తిగా పట్టుకోలేవు. అనుకూల పరిస్థితుల్లో వృద్ధి సాధించడం కంటే వాతావరణ ప్రతికూలతలు ఎదురైనప్పుడు ఆ వృద్ధిని కాపాడుకోవడం ఆర్థిక వ్యవస్థకు అసలైన పరీక్ష. అందుకే ఎల్‌నినో వంటి వాతావరణ పరిణామాలను కేవలం వ్యవసాయ లేదా వాతావరణ సమస్యలుగా చూడటం ఇక సరిపోదు. వాటి ప్రభావం వ్యవసాయ రంగాన్ని దాటి ఆర్థిక వ్యవస్థ అంతటా విస్తరిస్తోంది. వర్షపాతంలోటు లేదా అసమాన వర్షాలు పంట దిగుబడులను తగ్గించవచ్చు. అది రైతుల ఆదాయాలను దెబ్బతీసి గ్రామీణ డిమాండ్‌ను బలహీనపరచవచ్చు. అదే సమయంలో ఆహార ఉత్పత్తి తగ్గితే ధరలు పెరిగే అవకాశం ఉంది. అధిక ఆహార ద్రవ్యోల్బణం కుటుంబాల ఖర్చులను పెంచుతుంది. తీవ్రమైన ఉష్ణోగ్రతలు విద్యుత్ వినియోగాన్ని పెంచడంతో పాటు బహిరంగ రంగాల్లో పనిచేసే కార్మికుల ఉత్పాదకతను తగ్గించవచ్చు. అంటే వాతావరణంలో మొదలైన ఒక సమస్య చివరకు విస్తృత ఆర్థిక సమస్యగా మారే అవకాశం ఉంది. అయితే భారత విధాన వ్యవస్థ ఇప్పటికీ ఈ పరిణామాలను ఎక్కువగా విడివిడిగా పరిశీలిస్తోంది. వాతావరణ సంస్థలు వర్షపాతం, ఉష్ణోగ్రతలను గమనిస్తాయి. వ్యవసాయ శాఖలు పంటల పరిస్థితిని పరిశీలిస్తాయి. నీటి సంస్థలు జలాశయాలు, భూగర్భ జలాల స్థితినిచూస్తాయి. ఆర్థికవిధాన నిర్ణేతలు ద్రవ్యోల్బణం, వినియోగం, వృద్ధిపై దృష్టిపెడతారు. ఈ సమాచారమంతా విలువైనదే. కానీ అసలు ప్రమాదం వాటిమధ్య ఉన్న అంతరంలో ఉంది. వర్షపాతం లోటు ఆర్థిక సమస్యగా మారేది పంటలు, ధరలు, ఆదాయాలు, విద్యుత్ డిమాండ్ లేదా సరఫరా వ్యవస్థలపై ప్రభావం చూపినప్పుడే. కాబట్టి ఈ అంశాలను విడివిడిగా కాకుండా ఒకదానితో మరొకటి అనుసంధానమైన గొలుసుగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం భారత్ సమగ్ర వాతావరణ-ఆర్థిక ముందస్తు హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. భారత వాతావరణ విభాగం, వ్యవసాయ-నీటి శాఖలు, ఆహార-వినియోగ వ్యవహారాల సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్థిక విధాన నిర్ణేతలు ఒకే వ్యవస్థలో సమాచారాన్ని పంచుకునేలా చేయాలి. వర్షపాత అంచనాలతో పాటు పంటల పరిస్థితి, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల ఒత్తిడి, ఆహార ధరలు, విద్యుత్ డిమాండ్, గ్రామీణ ఆదాయాల వంటి సూచీలను కలిపి పరిశీలించాలి. ఇదిమరో కొత్త అంచనా వ్యవస్థను సృష్టించడం కోసం కాదు. వాతావరణ సమస్య ఆర్థిక సమస్యగా మారకముందే విధానపరమైన చర్యలు తీసుకోవడమే లక్ష్యం కావాలి. ఇలాంటి సమన్వయం రాష్ట్రాలు, జిల్లాల స్థాయిలో మరింత ఉపయోగపడుతుంది. దేశ సగటు గణాంకాలు వాస్తవ పరిస్థితిని ఎప్పు

డూ చూపించవు. ఒక ప్రాంతంలో సాధారణ వర్షపాతం ఉండవచ్చు. మరో ప్రాంతంలో పంటలు దెబ్బతిని, జలాశయాలు ఎండిపోయి, ఆహార ధరలు పెరుగుతుండవచ్చు. ఇటువంటి ప్రాంతాలను ముందుగానే గుర్తిస్తే నీటిపారుదల సాయం, పంటలపై సూచనలు, ఆహార నిల్వల విడుదల, ఆర్థిక సహాయాన్ని నష్టాలు తీవ్రం కాకముందే అందించవచ్చు. నష్టం జరిగిన తర్వాత భారీగా సహాయం చేయడం కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ప్రభుత్వానికీ తక్కువ ఖర్చుతో కూడుకున్నది. ఇక్కడ వ్యాపార రంగానికీ స్పష్టమైన ప్రయోజనం ఉంది. వ్యవసాయ ముడిసరుకుపై తయారీ సంస్థలు ఆధారపడతాయి. రవాణావ్యవస్థలు వాతావరణ పరిస్థితులపై ఆధారపడతాయి. ఆహార పరిశ్రమ పంటల లభ్యతను బట్టి పనిచేస్తుంది. చిల్లర వ్యాపారం వినియోగదారుల కొనుగోలు శక్తిపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల వాతావరణ మార్పు కర్మాగారాలను నేరుగా ప్రభావితం చేయకపోయినా వాటి సరఫరా గొలుసులను దెబ్బతీయవచ్చు. ముందస్తు వాతావరణ సమాచారం అందుబాటులో ఉంటే కంపెనీలు కొనుగోళ్లు, నిల్వలు, రవాణా ప్రణాళికలను ముందుగానే మార్చుకుని నష్టాన్ని తగ్గించుకోగలవు. ఇక్కడే వాతావరణాన్ని తట్టుకునే సామర్థ్యం పర్యావరణ వ్యయం కాకుండా ఆర్థిక పెట్టుబడిగా మారుతుంది. మెరుగైన నీటిపారుదల, నీటి నిల్వలు, పంటల వైవిధ్యీకరణ, వాతావరణాన్ని తట్టుకునే మౌలిక సదుపాయాలు, విద్యుత్ సామర్థ్యం, మెరుగైన వాతావరణ అంచనాల్లో పెట్టుబడులు భవిష్యత్తు ఆర్థికవృద్ధిలో అస్థిరతనుతగ్గిస్తాయి. వీటి ప్రయోజనం పర్యావరణ నష్టాన్ని నివారించడానికే పరిమితం కాదు. ప్రజల ఆదాయాలను కాపాడటం, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడం, వినియోగాన్ని నిలబెట్టడం, అత్యవసర సహాయంపై ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం కూడా వాటి ఫలితాలే. భారత్ వేగంగా వృద్ధి చెందాలన్న లక్ష్యం పెట్టుకున్న కొద్దీ వాతావరణ అంతరాయాల ఆర్థిక వ్యయం కూడా పెరుగుతుంది. తయారీ రంగం విస్తరిస్తున్న కొద్దీ, నగరాలు వినియోగ కేంద్రాలుగా ఎదుగుతున్న కొద్దీ వ్యవసాయం, నీరు, విద్యుత్ రంగాల్లో వచ్చే అంతరాయాలు విస్తృత ఆర్థిక ప్రభావాన్ని చూపుతాయి. అధిక వృద్ధిని సాధించాలనుకునే దేశం వాతావరణ అస్థిరతను నష్టం జరిగిన తర్వాత పరిష్కరించే సమస్యగా చూడలేం. అందుకే వాతావరణ పరిరక్షణ కోసం వృద్ధి లక్ష్యాలను తగ్గించాల్సిన అవసరం లేదు. దానికి విరుద్ధంగా వేగవంతమైన ఆర్థిక వృద్ధి ద్వారా లభించే వనరులను మెరుగైన నీటి వ్యవస్థలు, ఆధునిక వ్యవసాయం, శక్తి సామర్థ్యం, వాతావరణాన్ని తట్టుకునే మౌలిక సదుపాయాలపై పెట్టుబడిగా మళ్లించాలి. అభివృద్ధి, పర్యావరణం మధ్య ఒకదాన్ని ఎంచుకోవడం లక్ష్యం కాకూడదు. పర్యావరణ దెబ్బల మధ్య కూడా అభివృద్ధి వేగాన్ని కొనసాగించగల ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే లక్ష్యం కావాలి. తక్షణ ఆర్థిక సంక్షోభాలకు స్పందించే సామర్థ్యాన్ని భారత్ గణనీయంగా పెంచుకుంది. ఇప్పుడు వాతావరణం వల్ల వచ్చే ఆర్థిక ప్రమాదాలను ముందుగానే గుర్తిం చే వ్యవస్థను కూడా బలోపేతం చేయాలి. అందుకు వాతావరణ సమాచారం, ఆర్థిక విధాన నిర్ణయాల మధ్య ఉన్న పరిపాలనా విభజనను తగ్గించాలి. పారిశ్రామిక ఉత్పత్తి గణాంకాలు ఆర్థిక వ్యవస్థ ఈ రోజు ఎలా పనిచేస్తుందో చెబుతాయి. వాతావరణ ప్రమాద సూచీలు అది రేపు ఎంత వరకు తట్టుకోగలదో చెబుతాయి. ఈ రెండు సంకేతాలను కలిపి చదివే విధాన వ్యవస్థ భారత్‌కు అవసరం. రాబోయే కాలంలో దేశ ఆర్థిక వృద్ధి ఎంత వేగంగా పెరుగుతుందన్నదే కాదు. వాతావరణ దెబ్బలను ఎంత సమర్థంగా తట్టుకుని ఆ వేగాన్ని నిలబెట్టుకుంటుందన్నదే అసలైన పరీక్ష. ●

రష్యాపై ఆంక్షల 'మినహాయింపు' అమెరికా వ్యూహాత్మక కవ్వింపు

పట్ట. హరి ప్రసాద్

రష్యాపై ఆంక్షలు వెనక్కి తీసుకోవడం ట్రంప్ నిర్ణయంపై పలు సందేహాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. నా నిర్ణయం వెనుక అసలు అర్థం ఎవరికీ తెల్వదని ట్రంప్క్ స్వయంగా తన సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్ట్ చేశారు. దీంతో మరింత హాట్ టాపిక్‌గా మారింది. ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగిస్తున్న రష్యాపై ఆర్థిక ఒత్తిడి పెంచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రూపొందించిన కఠిన ఆంక్షల చట్టం అమలును తాత్కాలికంగా నిలిపివేయడం అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రష్యా చమురు కొనుగోలు చేసే భారత్ లాంటి దేశాలపై భారీ సుంకాలు విధించే అవకాశానికి కూడా అమెరికా తెరదించింది. ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరుగుతున్న తరుణంలో తీసుకున్న ఈ నిర్ణయం వెనుక ఆర్థిక ప్రయోజనాలతోపాటు వ్యూహాత్మక లెక్కలూ కనిపిస్తున్నాయి. రష్యాను శిక్షించాలన్న లక్ష్యం కంటే అమెరికా ఆర్థిక ప్రయోజనాలే ప్రస్తుతానికి ముఖ్యమయ్యాయా? భారత్‌తో సంబంధాలను దెబ్బతీయకుండా ఒత్తిడిని కొనసాగించడమే అమెరికా అసలు వ్యూహమా? రష్యాపైఒత్తిడి పెంచేందుకు ఉద్దేశించిన లిండ్సే గ్రాహమ్ సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్2026కు ట్రంప్ సెప్టెంబరు 18న ఆమోదం తెలిపారు.రష్యా ఇంధనాన్ని పెద్ద మొత్తంలో కొనుగోలు చేసే దేశాలపై 100శాతం వరకు సుంకాలు విధించే అవకాశాన్ని ఈచట్టం కల్పించింది. అయితే, అక్టోబరు 16న జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వుద్వారా చట్టంలోని కీలక ఆంక్షలు, సుంకాల అమలుకు మినహాయింపు ఇచ్చారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా అధ్యక్షుడికి ఉన్న అధికారాలను ఇందుకు వినియోగించారు. ఈ పరిణామం భారత్‌కు తక్షణ ఊరటనిచ్చింది. అయితే, ఇది రష్యాపై ఇప్పటికే ఉన్న అన్నిఆంక్షలను ఎత్తివేసినట్లుకాదు. కొత్త చట్టం కింద ప్రతిపాదించిన చర్యల అమలును నిలిపివేయడమే ప్రధానాంశం.అమెరికా నిర్ణయం వెనుక ప్రధాన కారణాల్లో ఇంధన మార్కెట్లపై ఒత్తిడి ఒకటి. అంతర్జాతీయంగా చమురు, డీజిల్ ధరలు పెరిగితే రవాణాఖర్చులు, ఉత్పత్తివ్యయాలు, ద్రవ్యోల్బణం పెరుగుతాయి. దాని ప్రభావం అమెరికా వినియోగదారులపైనా పడుతుంది. రష్యా



చమురును కొనుగోలు చేసే దేశాలపై భారీ సుంకాలు విధిస్తే సరఫరా వ్యవస్థ దెబ్బతిని ధరలు మరింత పెరిగే ప్రమాదముంది.అందుకే ఆంక్షల విషయంలో ఆచరణాత్మక వైఖరిని అనుసరించడం ద్వారా దేశీయ ఆర్థిక ఒత్తిడిని తగ్గించుకోవాలని అమెరికా భావిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ మినహాయింపు ఒక్కటే చమురు ధరలను తగ్గిస్తుందని చెప్పలేం.అంతర్జాతీయ సరఫరా,పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, ఉత్పత్తి నిర్ణయాలు కూడా ధరలనుప్రభావితం చేస్తాయి. రష్యా నుంచి చమురు దిగుమతిచేసు కుంటున్న ప్రధాన దేశాల్లో భారత్ ఒకటి. తక్కువ ధరకు ముడిచమురు లభించడం భారత ఇంధన భద్రతకు,దిగుమతి వ్యయాల నియంత్రణకు ఉపయోగపడుతుంది. రష్యా చమురు కొనుగోళ్లపై భారత్‌కు భారీసుంకాలు విధిస్తేరెండు దేశాల మధ్య వాణిజ్యసంబంధాలు దెబ్బతినడమేకాకుండా, భారత ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావంపడే అవకాశముంది. అమెరికా కూడా భారత్‌ను కీలక వ్యూహాత్మక భాగస్వామిగా పరిగణిస్తోంది కాబట్టి ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనాప్రభావాన్ని సమతుల్యం చేయాలన్న అమెరికా లక్ష్యంలో భారత్ పాత్ర కీలకం. ఈనేపథ్యంలో చమురు కొనుగోళ్ల అంశంపై తీవ్ర ఘర్షణకు బదులుగా,అవసరమైనప్పుడు ఒత్తిడి, లేనప్పుడు వెసులుబాటు అనేవిధానాన్ని ట్రంప్ అనుసరిస్తున్నట్లు అర్థమవుతోంది.ప్రస్తుత మినహాయింపు భారత్‌కు ఉపశమనం కలిగించినప్పటికీ, భవిష్యత్తులో అమెరికా ఒత్తిడి పూర్తిగా తొలగిపోయిందని భావించడం సరికాదు. ఆంక్షల మినహాయింపువల్ల రష్యా చమురు ఎగుమతులకు డిమాండ్ కొనసాగేందుకు అవకాశం ఉంటుంది.తద్వారా మాస్కోకు ఆదాయం లభించి, ఉక్రెయిన్ యుద్ధాన్ని కొనసాగించే సామర్థ్యానికి పరోక్షంగా ఉపయోగపడొచ్చు. అందుకే ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ ఈనిర్ణయాన్ని తప్పుబట

ఐసిసిసిలో రేపు దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం నాడు బంజారాహిల్స్‌లో ని ఐసిసిసి (కమాండ్ కంట్రోల్)లో జరగనుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటక, కేరళం సహా మూడు కేంద్రపాలిత ప్రాంతాల డిజిపిలు, నిఘా విభాగాల అధిపతులు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొననున్న ఈ సమావేశం కోసం రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సైబర్ నేరాలతో పాటు డ్రగ్స్ సంబంధిత నేరాలు, వ్యవస్థీకృత నేరాలు, మనుషుల అక్రమ రవాణా, శాంతి భద్రతల పరిరక్షణ, నిఘా విభాగంలో సమాచార మార్పిడివంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. దీనికి సంబంధించి ఉమ్మడి కార్యాచరణను అమలు చేసేందుకు సమావేశంలో తీర్మానం చేసే వీలుంది. రాష్ట్రాల మధ్య సమన్వయం పెంచుకోవడం, నేరగాళ్లకు సంబంధించిన సమాచారం ఇచ్చిపుచ్చుకోవడంపైనా ఇందులో చర్చించనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో నక్సలిజం సమస్య పూర్తిగా కనుమరుగైన తరువాత జరగనున్న దక్షిణాది రాష్ట్రాల పోలీసు బాస్‌ల సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలు వచ్చే డిసెంబరులో తిరుపతిలో నిర్వహించనున్న 61వ అఖిలభారత డిజిపిలు, ఐజిపిల సదస్సులో ప్రముఖంగా మారనున్నాయి. తిరుపతిలో జరగనున్న అఖిల భారత డిజిపిలు, ఐజిపిల సదస్సులో దేశ వ్యాప్తంగా పోలీసువ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, అంతర్గత భద్రతకు సంబంధించి అంశాలపై కులంకుశంగా చర్చించనున్నారు.

ఎపి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పోటీ

హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త:ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పోటీ చేస్తుంది.మొత్తం 21చోట్ల పోటీకి దిగింది. కడప కార్పొరేషన్‌లో మేయర్ అభ్యర్థిని బరిలో నిలిపింది. హిందూపురం మున్సిపల్ చైర్మన్ పద వికి ఎంఐఎం నామినేషన్ వేసింది. ఎంఐఎం పార్టీ గతంలో కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, హిందూపూరం, విజయనగరం, విజయవాడ వంటి మైనారిటీ జనాభా అధికంగా ఉన్న ఎంపిక చేసిన మున్సిపల్ వార్డు లలో మాత్రమే అభ్యర్థులను నిలబెట్టింది, ఈసారి కూడా అవే ప్రాంతాలలో అభ్యర్థులను బరిలోకి దింపింది.

కల్వకుంట్ల కవితతో అభ్యర్థి నలమాస శ్రీకాంత్‌గౌడ్

ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తెలంగాణ రక్షణ సేన

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నలమాస శ్రీకాంత్ గౌడ్

ప్రకటించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, అక్టోబరు 21,ప్రభాతవార్త: తెలంగాణలో కొత్త పార్టీ తెలంగాణ రక్షణ సేన ఎన్నికల బరిలో తొలి అడుగు వేసింది. ఆపార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ నుంచి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను నిలబెడుతున్నట్టు దసరా పండుగ సందర్భంగా కవిత ప్రకటన చేశారు. శ్రీకాంత్ గౌడ్‌కు పట్టభద్రులు ఓటువేసి గెలిపించాలని ఆమె కోరారు. అలాగే ఈ ఎన్నికల సమన్వయం, పర్యవేక్షణ కోసం స్టేట్ పార్టీ అబ్జర్వర్‌గా సయ్యద్ ఇస్మాయిల్ వ్యవహరిస్తారని తెలిపారు. అభ్యర్థిని ప్రకటించడంతో పట్టభద్రుల ఎన్నికల ప్రచారాన్ని మరింత వేగవంతం చేసేందుకు తెలంగాణ రక్షణ సేన సన్నాహాలు చేస్తుంది. బహుజనుల కోసం పోరాటం చేస్తానని ప్రకటించిన కవి తన పార్టీ నుంచి తొలి అభ్యర్థిగా బీసీని ప్రకటించారు. తాజాగా తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా కమిటీని కూడా అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా గుంజపడుగు హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బోడ రాకేష్ రెడ్డిని నియమించారు. అలాగే ఇతర ముఖ్య పదవుల్లో జిల్లా కమిటీ సభ్యులను కూడా వెల్లడించారు. కాగా శ్రీకాంత్ గౌడ్ మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట మండంలోని కౌసల్యాదేవిపల్లికి చెందిన వ్యక్తి. ఈయన కాకతీయ యూనిర్సిటీ నుంచి పిహెచ్‌డి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో శ్రీకాంత్ గౌడ్ క్రియాశీలకంగా పని చేశారు. తెలంగాణ జాగృతిలో కవిత వెంట నడిచారు. తెలంగాణ రక్షణ సేనలో చేరినప్పటి నుంచి ఆ పార్టీ ప్రతినిధిగా ప్రజా సంఘాల సమావేశాల్లో, డిబేట్లలోనూ పాల్గొంటు ఆపార్టీ వాయిస్‌ని వినిపిస్తున్నారు.

హైదరాబాద్‌లో మొదలైన దుర్గామాత విగ్రహాల నిమజ్జనం

ట్యాంక్‌బండ్ పరిసరాలలో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: జంట నగరాలలో గణేష్ విగ్రహాల తరువాత అంతటి స్థాయిలో జరిగే దుర్గామాత విగ్రహాల నిమజ్జ నం బుధవారం మొదలయ్యింది. సాయంత్రం నుంచి మొదలైన అమ్మవారి విగ్రహాల నిమజ్జనం గురువారం సాయంత్రం వరకు సాగే వీలుంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ పరిసరాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్యాంక్‌బండ్ సమీప ప్రాంతాలలో ట్రాఫిక్‌ను దారి మళ్లి స్తున్నారు. పీపుల్స్ ప్లాజా, గార్డెన్ పాయింట్, జల విహార్, సంజీవయ్య పార్క్ వద్ద విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేకంగా గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి బేబీ పాండ్స్‌ను బల్దియా అధికారులు ఏర్పాటు చేశారు. దుర్గా మాత విగ్రహాల తరలింపు సందర్భంగా పంజాగుట్ట, రాజ్‌భవన్ వైపు నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్‌కు వచ్చే వాహనాలను ఇతర మార్గాల్లోకి మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్ చౌరస్తా వద్ద ట్రాఫిక్‌ను నిరంకారి జంక్షన్ వైపుమళ్లించారు. ఇక్బాల్ మినార్ వైపు సాధారణ వాహనాలకు

వెళ్లనివ్వకుండా ఇతర మార్గాలలో మళ్లించారు. ఈ మార్గంలో నిమజ్జనానికి వచ్చే విగ్రహాల వాహనాలకు మాత్రమే అనుమతిస్తున్నారు. లక్‌డికాపూల్‌లోని ఓల్డ్ సైఫాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద వాహనాలను రవీంద్ర భారతి, మాసాబ్ ట్యాంక్ వైపు మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్ బడా గణేశ్ లేన్ నుంచి నెక్లెస్ రోడ్, రోటరీ వైపు వాహనాల రాకపోకలను నిలిపివేశారు. మరోవైపు అప్పర్ ట్యాంక్ బండ్ నుంచి వచ్చే వాహనాలను లిబర్టీ వైపు మళ్లిస్తున్నారు. లిబర్టీ నుంచి సెక్రటేరియట్ జంక్షన్ వైపు సాధారణ వాహనాలకు అనుమతి ఉండదు. నల్లగుట్ట బ్రిడ్జ్, పీవీ మార్గ్ వైపు నుంచి వచ్చే ట్రాఫిక్‌ను మినిస్టర్ రోడ్డు వైపు మళ్లిస్తున్నారు. రాణిగంజ్, మినిస్టర్ రోడ్డు నుంచి నెక్లెస్ రోడ్డు వైపు వచ్చే వాహనాలకు కూడా ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నారు. సెక్రటేరియట్ జంక్షన్ పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు పలు చోట్ల మళ్లింపులు చేపట్టారు. నిమజ్జన కార్యక్రమాలకు వచ్చే భక్తులు, నగర ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడంతో పాటు ట్రాఫిక్ పోలీసుల సూచనలు, ఆదేశాలను పాటించాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల పరిసరాల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశంఉన్నందున వాహనదారులు సహకరించి ట్రాఫిక్ నియంత్రణకు తోడ్పడాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు.ట్యాంక్‌బండ్‌తో పాటు శివార్లలోనూ చెరువుల వద్ద అమ్మవారి విగ్రహాల నిమజ్జన సందడి మొదలయ్యింది.

ఎల్ నినో నేపథ్యంలో పంట భూముల్లో తేమ నిల్వపై దృష్టి

పొలాల్లో 14 శాతం సేంద్రీయ కార్బన్

0.5 స్థాయి కంటే తక్కువకు పడిపోయిన వైనం

20 శాతం నేలల్లో తక్కువగా భాస్వరం, పొటాషియం

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: తెలంగాణలో ఎల్ నినో కారణంగా వ్యవసాయ పరిస్థితులపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో, నేలల్లో తేమను నిలుపుకునే సామర్థ్యంపై రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ దృష్టి సారించాయి. వాతావరణ సంబంధిత నష్టాలను రైతులు ఎదుర్కొంటున్నందున, నేల నిర్వహణపై మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని వ్యవసాయ పరిశోధనలు సూచిస్తున్నాయి. వ్యవసాయ శాఖ జరిపిన పరీక్షల్లో రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో సేంద్రీయ కార్బన్ శాతం మధ్యస్థంగా లేదా తక్కువగా ఉన్నట్లు తేలింది. తేమను నిలుపుకోవడానికి, సూక్ష్మజీవుల కార్యకలాపాలకు, పోషకాల పునఃచక్రీకరణను మెరుగుపరచడానికి సేంద్రియ కార్బన్ నేలలో సహాయపడుతుంది, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త చొరవతో, కేంద్ర ప్రభుత్వం 60 నిధులను అందించడంతో, ఈ శాఖ దాదాపు రెండు లక్షల మట్టి పరీక్షలను నిర్వహించింది. 2019-20లో నిలిపివేసిన ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, రాష్ట్రంలోని 621 మండలాలలో, 2024-25, 2025-26 సంవత్సరాలలో ఒక్కో మండలంలో పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుత 2026-27 సంవత్సరానికి సంబంధించిన పరీక్షలు కొనసాగుతున్నాయి. పరీక్షించిన నేలల్లో కేవలం 14 శాతం నేలల్లో మాత్రమే అధిక సేంద్రియ కర్బన శాతం ఉందని పరిశోధన ఫలితాలు చూపిస్తున్నాయి. అనేక జిల్లాల్లో నత్రజని లోపాలు కూడా ఉన్నాయి, కాగా సుమారు 20 నేలల్లో భాస్వరం మరియు పొటాషియం స్థాయిలు తక్కువగా ఉన్నాయి. ఫలితాలు స్థూలంగా జాతీయ ధోరణులకు అనుగుణంగా ఉన్నాయి. 2024-25 సంవత్సరానికి గాను నేల ఆరోగ్య కార్డు అంచనాల ఆధారంగా, ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ చేసిన ఒక అధ్యయనంలో, భారతదేశంలోని నేలల్లో కేవలం 25 మాత్రమే తగినంత సేంద్రియ కర్బనాన్ని కలిగి ఉన్నాయని తేలింది. ఉష్ణమండల మరియు ఉపఉష్ణమండల నేలలకు ఆదర్శవంతమైన పరిధిగా పేర్కొన్న 1 1.5 శాతంతో పోలిస్తే, అంచనా ప్రకారం 73 నుండి 76 శాతం వ్యవసాయ నేలల్లో సేంద్రీయ కార్బన్ స్థాయిలు 0.5 కంటే తక్కువకు పడిపోయాయని ఆ అధ్యయనం స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఇటువంటి పద్ధతులు నేలలో తేమ నిలుపుదల సామర్థ్యాన్ని, వ్యవసాయ క్షేత్రాల స్థితిస్థాపకతను ఏ మేరకు మెరుగుపరుస్తాయనేది, వాటి అమలు తీరుపైనా మరియు రైతులు వాటిని అవలంబించే పరిస్థితులపైనా ఆధారపడి ఉంటుందని అధికార వర్గాలు వెల్లడించాయి.

దసరా పండుగ వేళ తెలంగాణలో భారీగా మద్యం అమ్మకాలు

4 రోజుల్లో రూ.755 కోట్ల విలువైన విక్రయాలు

హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ సందర్భంగా మద్యం అమ్మకాలు భారీగా నమోదయ్యాయి. పండుగకు ముందు నాలుగు రోజుల్లోనే మొత్తం రూ.755 కోట్ల 14 లక్షల విలువైన మద్యం విక్రయాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ లెక్కలు రాష్ట్రంలో మద్యం వినియోగం పెరుగుదలను, తద్వారా ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయాన్ని సూచిస్తున్నాయి. ముఖ్యంగా దసరా పండుగకు ముందురోజు, అక్టోబర్ 19న, మద్యం అమ్మకాలు అత్యధిక స్థాయికి చేరుకున్నాయి. ఆ ఒక్క రోజులోనే ఏకంగా రూ.303 కోట్ల 40 లక్షల విలువైన మద్యం అమ్ముడుపోయింది. పండుగకు ముందు ఈ అమ్మకాలు పెరగడం సాధారణంగా జరిగే పరిణామమే అయినప్పటికీ, ఈసారి నమోదైన సంఖ్యలు గత రికార్డులను అధిగమించాయి. అమ్మకాల వివరాలను పరిశీలిస్తే, అక్టోబర్ 14న రూ.102 కోట్ల 17 లక్షల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అక్టోబర్ 15న మద్యం డిపోలకు సెలవు కావడంతో అమ్మకాలు నమోదు కాలేదు. తిరిగి అక్టోబర్ 16న రూ.126 కోట్ల 32

లక్షలు, అక్టోబర్ 17న రూ.223 కోట్ల 25 లక్షల విలువైన మద్యం అమ్ముడైంది. అక్టోబర్ 18న ఆదివారం సెలవు కావడంతో అమ్మకాలు తగ్గగా, అక్టోబర్ 19న అత్యధికంగా రూ.303 కోట్ల 40 లక్షల విక్రయాలు జరిగాయి. ఈ నాలుగు పనిదినాల్లో మొత్తం రూ.755 కోట్ల 14 లక్షల అమ్మకాలు నమోదయ్యాయి. విక్రయించిన మద్యం రకాలలో, ఈ నాలుగు రోజుల్లో 6,83,000 కేసుల హార్డ్ లిక్కర్ అమ్ముడైంది. బీరు విక్రయాలు మరింత ఎక్కువగా, 10,44,000 కేసులకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో సాధారణంగానే బీరు వినియోగం అధికంగా ఉంటుందని ఈ గణాంకాలు మరోసారి ధృవీకరించాయి. అక్టోబర్ 19 వరకు మొత్తం అక్టోబర్ నెలలో రూ.2,055 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. గత నెలలతో పోలిస్తే, సెప్టెంబర్ నెలలో రూ.3,209 కోట్లు, ఆగస్టు నెలలో రూ.3,482 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. దసరా పండుగ కారణంగా అక్టోబర్ నెలలో కూడా అమ్మకాలు భారీగానే నమోదయ్యే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గత దసరా పండుగతో పోలిస్తే ఈసారి అమ్మకాలు పెరిగాయి. గత దసరా సమయంలో నాలుగు రోజుల్లో రూ.698 కోట్ల విలువైన మద్యం అమ్ముడవగా, ఈసారి రూ.755 కోట్ల 14 లక్షలకు చేరుకోవడం గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,620 వైన్ షాపులు, సుమారు 1,200 బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్బులు, క్లబ్బుల ద్వారా ఈ మద్యం విక్రయాలు జరుగుతాయి. ఈ మద్యం మొత్తం తెలంగాణలో ఉన్న 17 మద్యం డిపోల నుంచి సరఫరా అవుతుంది. రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ తర్వాత అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే శాఖగా ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నిలుస్తుంది. ఈ కారణంగానే ప్రభుత్వాలు మద్యం అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుంటాయి. ఈ పండుగ సీజన్ అమ్మకాలు ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో ఆదాయాన్ని సమకూర్చినట్లు తెలుస్తోంది.

'బిసి సిఎం కోసం ఎలాంటి గడువులు లేవు'

రేవంత్‌రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుంది: టిపిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తాజాగా ఓ యూట్యూబ్ చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. వచ్చే టర్మ్‌లో మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తమకు ఎలాంటి తొందర లేదని, భవిష్యత్తులో బీసీ నేతకు అవకాశం వస్తుందని పేర్కొన్నారు. బీసీ సీఎం నినాదం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన అని మహేశ్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కొండా సురేఖ విషయంలో ఆమె కుమార్తె సుస్మిత తొందరపడి వ్యవహరించారని ఆయన అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందని, రాష్ట్రంలో బీజేపీకి భవిష్యత్తు లేదని అన్నారు. తమ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన చూస్తుంటే 2034 వరకే కాదు 2039 వరకు కూడా మేమే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్లో ఈ రాష్ట్రానికి ఖచ్చితంగా ముఖ్యమంత్రిగా బీసీ వ్యక్తి అవుతారని, ఇది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యం అవుతుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి

నివాళులర్పించిన నిర్మల్ ఎస్పీ జానకి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 21, ప్రభాతవార్త: నిర్మల్ జిల్లా పోలీసు శాఖలో తీవ్ర విషాదం నెలకొంది. జిల్లా నిఘా విభాగంలో (ఇంటెలిజెన్స్) హెడ్ కానిస్టేబుల్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న గడపలే బాబు (హెచ్‌సీ 2228) సోమవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో భైంసా పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందారు.ఆయన స్వగ్రామమైన తానూర్ మండలం బెంబేరా గ్రామంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల స్వయంగా హాజరై, బాబు పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబానికి పోలీసు శాఖ అన్ని విధాలా అండగా ఉంటుందని, రావాల్సిన పరిహారంతో పాటు పూర్తి సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు.

వైభవోపేతంగా శ్రీవారి చక్రస్నానం

తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల ముగింపుకు మంగళవారం ఉదయం చక్రస్నాన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్వామివారి పుష్కరిణిలో పవిత్ర స్నానం చేయించగా, వేలాది మంది భక్తులు పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. చక్రస్నానానికి ముందు తెల్లవారుజామున 3 నుండి 6 గంటల వరకు స్వామివారి పల్లకీ ఉత్సవం నిర్వహించారు.

అనంతరం ఉదయం 6 నుండి 8.30 గంటల వరకు భూవరాహస్వామి ఆలయ ముఖమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామికి, సుదర్శన చక్రత్తాళ్వార్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్వామివారికి, అమ్మవార్లకు అభిషేకం చేశారు. వైఖానస ఆగమోక్తంగా నిర్వహించిన ఈ పవిత్ర క్రతువులో శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలను ఉపయోగించారు. టిటిడి వేదపారాయణదారులు ఉపనిషత్తు మంత్రాలు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం తదితర వేదమంత్రాలను పఠించారు. స్వామివారికి, అమ్మవార్లకు విశిష్టమైన పుష్పమాలలను అలంకరించారు.

లోకమంతా సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, సకల జీవరాశులకు శుభం కలగాలని ఆకాంక్షిస్తూ ఈ అవభృథ స్నానాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ సిహెచ్. వెంకయ్య చౌదరి దంపతులు,టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, పనబాక లక్ష్మి,పి.దివాకర్ రెడ్డి, నరేష్ కుమార్, నన్నపనేని సదాశివరావు, జాస్తి పూర్ణ సాంబశివరావు, ఆనంద సాయి, జెఇఒ ప్రభల గోపీనాథ్,సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఇతర అధికారులు, శ్రీవారి సేవకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సొంతూళ్లకు వెళ్లిన తెలంగాణ వాసులు తిరుగు ప్రయాణం

విజయవాడ జాతీయ రహదారిపై పలుచోట్ల బారులు తీరిన వాహనాలు

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: దసరా పండగకు తెలంగాణ నుంచి ఎపిలోని సొంత ఊళ్లకు వెళ్లిన వారు బుధవారం తిరుగు ప్రయాణమవడంతో విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. ఈ క్రమంలో పంతంగి, చౌటుప్పల్ టోల్ గేట్ల వద్ద వాహనాల రద్దీ భారీగా పెరిగింది. ఇదే సమయంలో ప్రజలు తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడకుండా వుండేందుకు పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేబట్టారు. ఎపి నుంచి తెలంగాణకు వచ్చే వారు పంతంగి టోల్‌గేట్ నుంచి ట్రాఫిక్ సమస్యలను చవిచూస్తుండగా ఈసారి ఇది మరింత పెరిగింది. ఇదే సమయంలో ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు కూడా భారీగా హైదరాబాద్‌కు బయలు దేరాయి. దీంతో పాటు చాలా మంది సొంత వాహనాలలో వూళ్లకు బయలు దేరిన వారు తిరిగి వస్తుండడంతో ఆయా మార్గాలలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువయ్యింది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల పోలీసులు రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేబట్టారు. హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిని వెడల్పు చేస్తుండడంతో చాలాచోట్ల పనులు సాగుతున్నాయి. ఈ కారణంగా వాహనదారులు వేగంగా వెళ్లలేక పోతున్నారు. బస్సులు సైతం పరిమిత వేగంతోనే వెళుతున్నాయి. ట్రాఫిక్ రద్దీ గురువారం సాయంత్రం వరకు కొనసాగే వీలుందని పోలీసులు చెబుతున్నారు.

ప్రత్యామ్నాయ మార్గాలు చూపుతున్న పోలీసులు

మరోవైపు ఎపి నుంచి హైదరాబాద్ వస్తున్న వారు మొదటి ప్రాధాన్యంగా గుంటూరు, మిర్యాలగూడ. హాలియా, చింపల్లి, మాల్ మీదుగా రావాలని పోలీసులు కోరుతున్నారు. దీంతో పాటు మాచర్ల, నాగార్జునసాగర్, పెద్ద ఐర, చింతపల్లి, మాల్ మీదుగా మరో మార్గంలో రావచ్చని కోరుతున్నారు. నల్లగొండ, మర్రిగూడ బైపాస్, మునుగోడు, చౌటుప్పల్ మీదుగా కూడా రావచ్చని వారు సూచిస్తున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వచ్చే వారు కోదాడ హుజూర్‌నగర్, మిర్యాలగూడ, హాలియా, చింతపల్లి, మాల్ మీదుగా రావాలని పోలీసులు కోరుతున్నారు. ఈ మార్గంలో ట్రాఫిక్ జాం ఏర్పడితే చిట్యాల, భువనగిరి మీదుగా వాహనాలను మళ్లించాలని పోలీసులు నిర్ణయించారు. హైదరాబాద్ నుంచి ఎపికి వెళ్లిన వాహనాలలో 90 శాతం వాహనాలు జాతీయ రహదారి మీదుగానే వచ్చే వీలుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ క్రమంలో విజయవాడ జాతీయ రహదారిపై అదనపు పోలీసు బలగాలను మొహరించారు.

పోలీసు అధికారిని బ్లాక్‌మెయిల్ చేసి రూ.10 లక్షలు వసూలు

డిఐ బాలస్వామి వ్యవహారంలో కొత్త కోణం

భార్య ఫిర్యాదుతో ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు

హైదరాబాద్ (జూబ్లీహిల్స్), అక్టోబరు 21, ప్రభాతవార్త: నకిలీ సామాజిక మాధ్యమ ఖాతాలు సృష్టించి ఖైరతాబాద్ మాజీ డిఐ మకం బాలస్వామిని బ్లాక్‌మెయిల్ చేసి, మానసికంగా వేధించి రూ.8లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వసూలు చేసిన వసలూ చేశాడంటూ కొండబత్తుల పవన్‌కుమార్‌పై ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. హరితకు 2014లో మకం బాలస్వామితో వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. బాలస్వామి2009లో ఎస్సైగా ఎంపికై ప్రస్తుతం ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. భవానీనగర్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న సమయంలో బాలస్వామికి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా చందన పేరుతో పరిచయం ఏర్పడినట్లు పవన్‌కుమార్ నమ్మించాడు. చందన తనకు బంధువని, ఆమెతో బాలస్వామికి వివాహం జరిపిస్తానని చెప్పి అతడిని నమ్మించాడు. అనంతరం బాలస్వామి సెల్‌ఫోన్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలపై నియంత్రణ సాధించి, ఆయన పేరుతో సందేశాలు పంపుతూ చందనను వివాహం చేసుకుంటానని ప్రచారం చేశాడు. చందనను పెళ్లి చేసుకోకపోతే ఆత్మహత్య చేసుకుంటుందని, బాలస్వామి ప్రాణాలకూ ముప్పు ఉందని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ వ్యవ

తెలంగాణ సాంస్కృతిక వైభవానికి దర్పణం గ్లోబల్ సమ్మిట్

కల్చరల్ కార్నివాల్, ప్రచార కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి: సిఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: తెలంగాణ గొప్ప సాంస్కృతిక, కళా వారసత్వాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పేలా డిసెంబర్ 7,8,9 తేదీల్లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సందర్భంగా జానపద, శాస్త్రీయ సంగీత, నృత్య కార్యక్రమాలతో పాటు వివిధ సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై బుధవారం సంబంధిత ఉన్నతాధికారులతో ఆయన విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణ, అతిథులకు స్వాగతం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రతినిధులు హాజరుకానున్న ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణ పెట్టుబడుల అవకాశాలతో పాటు రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలని సీఎస్ సూచించారు. సమ్మిట్ ప్రారంభోత్సవం సందర్భంగా అతిథులకు ఘన స్వాగతం పలికేలా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ కళారూపాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు.

సమ్మిట్‌లో భాగంగా డిసెంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న రక్షా ఎక్స్‌పో చివరి రోజైన డిసెంబర్ 9న ఏర్పాటు చేయనున్న ఎయిర్ షోను వీక్షించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, ఆ రోజున తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక కల్చరల్ కార్నివాల్ నిర్వహించాలని ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు కర్టెన్ రైజర్ కార్యక్రమాలను ఈ నెల 24న హైదరాబాద్‌లో, 29న న్యూఢిల్లీలో ఘనంగా నిర్వహించాలని సీఎస్ సూచించారు. సమ్మిట్, రక్షా ఎక్స్‌పోలకు సంబంధించిన సమాచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఆకర్షణీయమైన హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు.

జాతీయ స్థాయి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా వేదికల ద్వారా సమ్మిట్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. సినీ ప్రముఖులు, ఇతర సెలబ్రిటీల భాగస్వామ్యంతో ప్రత్యేక షార్ట్ ఫిల్మ్‌లు రూపొందించి, సమ్మిట్ ప్రాధాన్యతను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, కార్యదర్శులు హరిచందన, శశాంక, ముకుంద్ రెడ్డి, అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్ఓ మల్సూర్, డిజిటల్ విభాగం డైరెక్టర్ కర్రీ శ్రీరామ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు తరలింపే లక్ష్యంగా..

27 నుంచి ఈటల రాజేందర్ పాదయాత్ర

హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: హైదరాబాద్‌లో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తరలింపుపై పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు బీజేపీ సీనియర్ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సిద్ధమయ్యారు. యేళ్ల తరబడి దుర్వాసన, కాలుష్యం, ఇతర సమస్యలతో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు మద్దతుగా ఈ నెల 27వ తేదీ నుంచి పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. డంపింగ్ యార్డును అక్కడి నుంచి మరో ప్రాంతానికి తరలించాలన్న డిమాండ్‌తో ఈ పాదయాత్ర కొనసాగనుంది. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ఎంపీ అడుగులు వేస్తున్నారు. ఈ నెల 23వ తేదీన స్థానిక ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అభిప్రాయాలను ఈటల తెలుసుకోనున్నారు. ఆ తర్వాత ఈ నెల 25వ తేదీన డంపింగ్ యార్డు ప్రాంతంలోనే మేధావులు, పర్యావరణవేత్తలు, బాధితులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న మిథేన్ వాయువు, పరిసర ప్రాంతాల్లో కాలుష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై ఈ సమావేశాల్లో చర్చించే అవకాశం ఉంది. స్థానికుల అభిప్రాయాలు, నిపుణుల సూచనల ఆధారంగా పాదయాత్ర రూట్ మ్యాప్, ఇతర వివరాలను ప్రకటించనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమస్యకు శాశ్వత పరిష్కారం అవసరమని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

కెసిఆర్ నివాసంలో ఘనంగా దసరా వేడుకలు



హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: సిద్దిపేట జిల్లాలో ఎర్రవెల్లిలోని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నివాసంలో మంగళవారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. వేద పండితుల సమక్షంలో కేసీఆర్ వాహన, ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ భార్య శోభ, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఆయన భార్య శైలిమ, కుమారుడు హిమాన్షు రావుతోపాటు పార్టీలోని పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శమీ వృక్షానికి కేసీఆర్ ప్రత్యేక పూజలు చేశారు.

కెసిఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న కెపి వివేకానంద

హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: పుట్టిన రోజు సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ విప్, కెపి వివేకానంద్ గౌడ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వివేకానంద గౌడ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి కేసీఆర్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా.. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్ రావు, కార్పొరేషన్ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఉన్నారు.

యాదాద్రి థర్మల్ ప్లాంట్ గ్రిడ్‌కు అనుసంధానం

800 మెగావాట్ల 5వ యూనిట్ ట్రయల్ రన్ సక్సెస్

పవర్ ప్లాంట్‌లో కీలక మైలురాయి

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్‌లో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఐదో యూనిట్ ట్రయల్ రన్ విజయవంతమైంది. మొత్తం 4వేల మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ప్లాంట్‌లో ఇప్పటికే నాలుగు యూనిట్లు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా, 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఐదో యూనిట్ ట్రయల్ రన్‌ను రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్కో అధికారులు పూర్తి చేశారు. వచ్చే నెల నాటికి ఐదు యూనిట్లలో పూర్తి స్థాయిలో ఉత్పత్తికి అధికారులు చర్యలు చేపట్టారు. కాగా నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపల్లిలో మొత్తం 29 వేల కోట్ల వ్యయంతో 4,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను నిర్మిస్తోంది. 2017లోనే మొదలైన పనులు ఆలస్యం కావడంతో ప్రాజెక్టు వ్యయం భారీగా రూ.37 వేల కోట్లు దాటిపోయింది. టెండర్ దక్కించుకున్న భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బిహెచ్ఇఎల్) సబ్ కాంట్రాక్టర్లకు పనులను అప్పగించింది. కానీ, బొగ్గు సరఫరా వ్యవస్థ, సీహెచ్‌పీ, ఏహెచ్‌పీ నిర్మాణాల్లో నాణ్యత లోపాలు ఉన్నట్టు విచారణలో ఉన్నతాధికారులు గుర్తించారు. ప్రస్తుతం 800 మెగావాట్ల చొప్పున నాలుగు యూనిట్లలో 3,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. ఐదో యూనిట్ పనుల్లో జాప్యం వల్ల అది ఇంకా ప్రారంభం కాలేదు. ఇప్పుడు దాని ట్రయల్ రన్ విజయవంతం కావడంతో ఐదో యూనిట్ లో ఉత్పత్తికి అధికారులు సిద్ధమవుతున్నారు.

సర్కారీ ఆఫీసుల్లో విద్యుత్ నియంత్రణ

పొదుపు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: ఎల్ నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరగడం, ఇదే సమయంలో ఉత్పత్తి తగ్గడం వంటి పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించింది. దీనికి సంబంధించి అన్ని శాఖలకు మెమో జారీ చేసింది. కార్యాలయాల్లో పగటిపూట అవసరమైనప్పుడు మాత్రమే ఏసీలను 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద నడపాలని, సాయంత్రం 6 గంటల తర్వాత వాటి వాడకాన్ని గణనీయంగా తగ్గించాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఆదేశాలు జారీ అయ్యాయి. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ప్రోత్సాహకరంగా లేనప్పటికీ, వ్యవసాయ, గృహ అవసరాల కోసం ప్రభుత్వం విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని పరిశ్రమలపై ఎలాంటి విద్యుత్ కోతలు విధించడం లేదని, విద్యుత్ సరఫరా గురించి పారిశ్రామిక యాజమాన్యం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలోని అన్ని థర్మల్ పవర్ స్టేషన్లలో గరిష్ట విద్యుత్ ఉత్పత్తిని నిర్ధారించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అలాగే, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆ స్టేషన్‌కు ప్రత్యేకంగా కేటాయించిన ఐదుగురు ప్రత్యేక అధికారులకు ప్రభుత్వం సూచించింది.

కెటిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: దసరా పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారంతా కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు జరుపుకుంటున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందను కేటీఆర్ శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డితోపాటు పలువురు బీఆర్ ఎస్ నాయకులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసిన ప్రముఖులు

హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో పలువురు ప్రముఖులు బుధవారం కలిశారు. తెలంగాణ శాసనసభ కార్యదర్శి రెండ్ల తిరుపతి, హైదరాబాద్‌లోని మాతా అమృతానం దమయి మఠానికి చెందిన స్వామి అమృతపుత్ర నందపురి, తెలంగాణ ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి.జనక్ ప్రసాద్ గవర్నర్‌ను వేర్వేరుగా కలిసి మాట్లాడారు.

కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సిఎం రేవంత్

కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

జమ్మి చెట్టుకు శాస్త్రోక్తంగా పూజలు

చిన్ననాటి మిత్రులు, గ్రామ పెద్దలు, స్థానికులతో ముఖ్యమంత్రి ఆత్మీయ పలకరింపులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 21 ప్రభాతవార్త: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం తన స్వగ్రామమైన నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డి పల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా దసరా వేడుకల్లో పాల్గొన్నారు. స్వగ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, ముఖ్యమంత్రి పర్యటన

జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నసిఎం రేవంత్‌రెడ్డి

స్థానికుల్లో ఉత్సాహాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కొండారెడ్డిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం తదితరులు స్వాగతం పలికారు. గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక ఆంజనేయ స్వామివారి దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి జమ్మి చెట్టుకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్యం తో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దసరా వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి తన చిన్ననాటి మిత్రులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలతో ఆత్మీయంగా ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

మహబూబ్‌నగర్ దేశానికి ఆదర్శంగా ఎదగాలి: సిఎం రేవంత్ రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో/జడ్చర్ల, అక్టోబరు 21 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఆదర్శవంతమైన జిల్లాగా ఎదగాలని, జడ్చర్ల పట్టణం, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రగతిపథంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జడ్చర్లలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరుకాగా, ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో లాభాలు సాధించాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని యువతకు, నిరుద్యోగులకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే జంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల పేరు ప్రఖ్యాతులు దేశవ్యాప్తంగా మారుమోగేలా చేస్తానన్నారు. ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే స్థాయిలో మన రైతన్నలు ఎదగడం గర్వకారణమని పేర్కొన్నారు. సీఎం విజయదశమి ఏర్పాట్లను మహబూబ్ నగర్ ఎస్పీ జానకిధరావత్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపి మల్లురవి, మహబూబ్‌నగర్‌జిల్లా డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా ఎస్పీ జానకి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, తహశీల్దార్ నర్సింగరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

సిఎం నివాసంలో శాస్త్రోక్తంగా ఆయుధ పూజ



హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకపూజా కార్యక్రమాలను నిర్వహించారు. పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా ఆయుధ పూజ చేపట్టారు. భద్రతా సిబ్బంది వినియోగించే ఆయుధాలను ఉంచి విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

యాదాద్రికి 5 లక్షల టన్నుల బొగ్గు

ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి వారంలో రాక

విండో2 వేలంలో సేకరించిన నాణ్యమైన బొగ్గు

రాష్ట్రంలో 17645 మెగావాట్ల డిమాండ్ నమోదు

యూనిట్ రూ.2.08కు 5399 మెగావాట్ల కొనుగోలు

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: రాష్ట్రంలో అన్యాంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, బొగ్గు లభ్యతపై నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కోసం ఎట్టకేలకు రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్కో 5 లక్షల టన్నుల నాణ్యమైన బొగ్గును సమకూర్చుకోనుంది. ఒడిశాలోని మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, ఛత్తీస్‌గఢ్‌లోని సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ నుండి విండో2 వేలం కింద సేకరించిన బొగ్గును వచ్చే వారం యాదాద్రి థర్మల్ కేంద్రానికి తరలించే అవకాశం ఉంది. ఈ మేరకు బొగ్గును రాష్ట్రానికి కేటాయించాలని జెన్కో పలు మార్లు కేంద్రాన్ని కోరింది. దీంతో కేంద్రం అందుకు సానుకూలత కనపరచింది. రాష్ట్రంలో సాధారణం మించి నమోదవుతున్న ఉష్ణోగ్రతల కారణంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం, ఈ 5 లక్షల నాణ్యమైన బొగ్గులో గ్రేడ్11 బొగ్గు ఉంది, ఇది ప్రస్తుతం రాష్ట్రంలోని థర్మల్ స్టేషన్లకు సరఫరా అవుతున్న గ్రేడ్ బి18, బి13 మరియు బి12 గ్రేడ్‌ల కంటే శ్రేష్ఠమైనది. ఎల్ నినో ప్రభావంతో కూడిన వర్షాభావ పరిస్థితుల కారణంగా విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతూనే ఉన్నందున, అందుకు అనుగుణంగా రాష్ట్రంలోని థర్మల్ కేంద్రాలు పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేయాల్సిన అత్యావశ్యకం ఏర్పడింది. అయితే బొగ్గు కొరత వల్ల యాదాద్రి ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడి పూర్తిస్థాయిలో సమర్థవంతంగా పనిచేయలేకపోతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర జెన్కో ఉత్పత్తిని మెరుగుపరచడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న థర్మల్ స్టేషన్లకు బొగ్గు సరఫరాను పెంచేందుకు విద్యుత్ శాఖ, తెలంగాణ జెన్కో కలిసి ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రంపై వత్తిడి తేవడంతో చివరకు మహానది, కోల్‌ఫీల్డ్ ల నుండి రాష్ట్రానికి బొగ్గును అందించేందుకు నగ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం ఉన్న 12 వేల టన్నుల నుండి, సింగరేణికి చెందిన నైని కోల్ బ్లాక్ నుండి యాదాద్రి థర్మల్ స్టేషన్‌కు రోజుకు సుమారు 15 వేల నుండి 20 వేల టన్నుల బొగ్గు రవాణాను పెంచడానికి తెలంగాణ జెన్కో ప్రయత్నిస్తోంది. బొగ్గు రవాణా కోసం టెండర్లను ఖరారు చేసినట్లు అని జెన్కోకు చెందిన ఒక సీనియర్ అధికారి వెల్లడించారు. బొగ్గు సేకరణతో పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలు 7 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ బొగ్గు కొరత, సాంకేతిక సమస్యల కారణంగా ప్రస్తుతం 4 వేల నుండి 5 వేల మెగావాట్లను మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాయి. రాష్ట్రంలో 17 నుండి 20 వేల మెగావాట్ల వరకూ విద్యుత్ వినియోగం జరుగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పంపిణీ సంస్థలు పవర్ ఎక్ఛేంజ్‌లో విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నాయి. సోమవారం ఉదయం 11.45 గంటలకు రాష్ట్రంలో 17645 మెగావాట్ల డిమాండ్ ఏర్పడగా, పవర్ ఎక్ఛేంజ్‌లో యూనిట్ రూ.2.08 చొప్పున 5399 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్ర పంపిణీ సంస్థలు కొనుగోలు చేశాయి.

పంటలు ఎండిపోవడంతో వేర్వేరు జిల్లాల్లో ఇద్దరు రైతుల బలవన్మరణం

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: సాగు నీరందక పంటలు ఎండిపోతుండటంతో పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేక రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాలకు చెందిన ఇరువురు రైతులు బలన్మరణానికి పాల్పడ్డారు. కండ్ల ముందే పంటలు దెబ్బతింటుండటంతో చూసి తట్టుకోలేక ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలోని కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఈ సంఘటనలు చోటుచేసుకున్నాయి. బాధిత రైతుల కుటుంబాల కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కరీంపేటలో చెందిన నాంపెల్లి సాంబయ్య (55) తనకున్న రెండున్నర ఎకరాలతో పాటు, మరో రెండెకరాలు కౌలుకు తీసుకొని, వరి సాగు చేశారు.

ఇందుకు గాను రూ.1.30 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. ఈ సారి కాకతీయ కాలువకు నీళ్లు విడుదల చేయకపోగా, తన వ్యవసాయ బావిలో నీళ్లు అడుగంటడంతో సాగు నీరు లేక ఎండిపోతున్న పంటలను చూసి ఆయన తీవ్ర మనోవేదన చెందారు. దీంతో సాంబయ్య బలన్మరణానికి పాల్పడ్డారు. పొలానికి సాగునీరు పారుతలేదనే మనస్తాపంతోనే సాంబయ్య ఆత్మహత్యచేసుకున్నాడని భార్య శోభ పోలీసులకు ఫిర్యాదుచేశారు.

అలాగే ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలం గూడ గ్రామానికి చెందిన రైతు పతాని రవి (48) నాలుగెకరాల్లో పత్తి, సోయా వేశారు. వర్షాలు లేక పంటలు ఎండిపోవడంతో తీవ్ర మనస్తానికి గురైనన రవి తన పశువుల పాకలో పురుగులమందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. బంధువులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అతడిని ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు.

కరెంట్, నీటి పొదుపుపై ఊరూరా దండోరా

వ్యవసాయ మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్ల నియంత్రణ

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర విద్యుత్ కొరత, నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలకు సిద్ధమవుతోంది. రానున్న రోజుల్లో విద్యుత్ వినియోగంపై ఒత్తిడి పెరిగినా, నీటి లభ్యత తగ్గినా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే అప్రమత్తం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గ్రామ గ్రామాన పొదుపు దండోరా కార్యక్రమాన్ని నిర్వహించి, నీరు, విద్యుత్‌ను బాధ్యతాయుతంగా వినియోగించడంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించనుంది. ప్రకృతి పరిస్థితులు ప్రతికూలంగా మారే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పొదుపు చర్యల్లో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు కూడా గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం వేళల్లో ఇళ్లలో ఉపయోగించే విద్యుత్ పరికరాలను అవసరమైనప్పుడే వినియోగించాలని, ఉపయోగం లేని సమయం

నిరసనలు అమెరికాలోను సాధారణమే

యుఎస్ విదేశాంగమంత్రి మార్కో రుబియో వ్యాఖ్య

ఒక దేశం అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోబోమని వెల్లడి

జామ్‌నగర్, అక్టోబరు 21: భారత్‌లో జరుగుతున్న నిరసనలపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసనలు, రాజకీయ విభేదాలు సర్వసాధారణమని, ఇలాంటివి తమ దేశంలోనూ నిత్యం జరుగుతుంటాయని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ఢిల్లీలో జరుగుతున్న నిరసనల గురించి విలేకరులు ప్రశ్నించగా ఆయన పైవిధంగా స్పందించారు. భారత్‌లో నిరసనలను అణచివేసేందుకు ప్రభుత్వం మితిమీరిన బలప్రయోగం చేస్తోందంటూ ఐక్యరాజ్యసమితి నిపుణులు ఇటీవల చేసిన విమర్శలపైనా రూబియో అభిప్రాయం కోరారు. దీనిపై ఆయన బదులిస్తూ, ఒక దేశ అంతర్గత అంశాల్లో నేను జోక్యం చేసుకోను. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ. ప్రజలు బయటకు వచ్చి నిరసనలు చేస్తున్నారంటే, అక్కడ రాజకీయ చర్చలు, అభిప్రాయ భేదాలు ఉన్నాయని అర్థం. ఇది ఆరోగ్యకరమైన సంకేతమే,అని వివరించారు. ప్రస్తుతం మూడు రోజుల భారత పర్యటనలో ఉన్న మార్కో రూబియో గుజరాత్‌లోని జామ్‌నగర్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన చమురు శుద్ధి కర్మాగారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భారత్‌ను రిఫైనింగ్ సూపర్ పవర్‌గా అభివర్ణించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్న నేపథ్యంలో, వెనెజులా చమురుకు అమెరికా కొత్త మార్కెట్లను అన్వేషిస్తున్న తరుణంలో రూబియో పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య ఇంధన, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా సాగుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

పాక్‌తో సాన్నిహిత్యం వేళ భారత్‌కు అమెరికా భరోసా

అమెరికా, పాకిస్థాన్ మధ్య సాన్నిహిత్యం పెరుగుతున్న వేళ భారత్‌కు అగ్రరాజ్యం భరోసా ఇచ్చింది. ఇతర దేశాలతో తమ సంబంధాల వల్ల భారత్‌తో బంధానికి ఎలాంటి నష్టం జరగదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం, పరస్పర సహకారానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌తో సంబంధాలు అవసరమేనని రూబియో అన్నారు. ఆ దేశంతో తమకున్న సంబంధాలను సానుకూలంగా ఉపయోగించుకోవచ్చని చెప్పారు. భారత్‌ను ఆందోళనకు గురిచేసే చర్యలను పాకిస్థాన్ నిరుత్సాహపరిచేలా తమ ప్రభావాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. తద్వారా ప్రాంతీయ ఘర్షణలు తలెత్తకుండా చూడవచ్చని అభిప్రాయపడ్డారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం కోసం చేస్తున్న ప్రయత్నాలు, ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న చర్చలు తమ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులను 1970ల నాటి అమెరికా విదేశాంగ విధానంతో పోల్చడం సరికాదని రూబియో అన్నారు. అప్పట్లో ప్రచ్ఛన్న యుద్ధం సహా అనేక పరిణామాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. అప్పట్లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ హయాంలో పాకిస్థాన్ సైనిక పాలకులకు వాషింగ్టన్ మద్దతుగా నిలిచింది. రెండు రోజుల భారత పర్యటనలో ఉన్న రూబియో రష్యా ఉక్రెయిన్ యుద్ధంపైనా స్పందించారు. నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఈ యుద్ధానికి పరిష్కారం కనుగొనడం అంత సులువు కాదని అన్నారు. సమస్యను పరిష్కరించడం తేలికై ఉంటే ఇప్పటికే యుద్ధం ముగిసిపోయేదని వ్యాఖ్యానించారు.

ముంబయి తాజ్ సెక్యూరిటీ చీఫ్‌ను కలిసిన రుబియో

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ముంబైలోని తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్‌లో 26/11 ఉగ్రదాడి సమయంలో విధుల్లో ఉన్న నాటి సెక్యూరిటీ చీఫ్‌ను కలిశారు. మంగళవారం ముంబై పర్యటనలో భాగంగా ఆయన తాజ్ హోటల్‌ను సందర్శించి, ఆనాటి భయానక ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాజ్ హోటల్‌లోని 26/11 స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి రూబియో నివాళులర్పించారు. అనంతరం, ఆనాటి హోటల్ సెక్యూరిటీ చీఫ్ సునీల్ కుద్యాడిని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఆయనకు పరిచయం చేశారు. ఉగ్రదాడి జరిగిన తీరు, ఆ మారణకాండ ఎంతసేపు కొనసాగింది వంటి వివరాలను రూబియో స్వయంగా కుద్యాడి మాటల్లోనే విన్నారు. ఈ సందర్భంగా ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో అమెరికా భాగస్వామ్యం పటిష్టంగా కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. 2008 నవంబర్ 26న జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన 166 మంది బాధితులకు గౌరవ సూచకంగా నివాళులర్పించినట్లు రూబియో ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. సహాయక సిబ్బంది ధైర్యసాహసాలను కొనియాడుతూ, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇరు దేశాల భాగస్వామ్యం సుస్థిరంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అనంతరం విదేశాంగ మంత్రి జైశంకర్‌తో రూబియో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అమెరికా నుంచి ఇంధన వాణిజ్యాన్ని పెంపొందించాలని, అమెరికన్ సాంకేతికతను భారత్ మరింతగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. రక్షణ, పౌర అణు సహకార రంగాల్లో సాధించిన పురోగతిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మధ్యప్రాచ్యంలోని పరిణామాలతో సహా పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇరు నేతలు చర్చించి నట్లు సమాచారం. వాణిజ్యం, ఇంధనం, సాంకేతికత, రక్షణ వంటి కీలక అంశాలపై తమ చర్చలు ఫలప్రదంగా సాగాయని జైశంకర్ వెల్లడించారు.

ఇండో అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లు

భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియోగోర్

న్యూఢిల్లీ,అక్టోబరు 21: భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అమెరికా ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. రాబోయే మూడేళ్లలో ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఇది రికార్డు స్థాయిలో 240 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే ప్రస్తుత వాణిజ్యాన్ని రెట్టింపు కంటే ఎక్కువగా చేయాలనేది అమెరికా ప్రణాళిక. ముంబైలో జరిగిన ఫ్రీడమ్ 250 కార్యక్రమంలో భారత్‌లో అమెరికా రాయబారి సెర్జియో గోర్ ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీమధ్య జరిగిన చర్చల్లో ఈ వాణిజ్య లక్ష్యంపై ఇరు నేతలు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారని సెర్గియో గోర్ గుర్తుచేశారు. ఈ 500 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని అధిగమించడంపై అమెరికా ప్రత్యేకంగా దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా సెమీ కండక్టర్లు, కీలక ఖనిజాలు, ఇంధనం, రక్షణ, సూపర్‌ఇంటెలిజెన్స్ వంటి వ్యూహాత్మక రంగాలలో వాణిజ్యాన్ని భారీగా విస్తరించాలని భావిస్తున్నట్లు వివరించారు. భారత్, అమెరికా మధ్య సంబంధం కేవలం వాణిజ్యానికే పరిమితం కాదని, సముద్ర గర్భంలోని మౌలిక సదుపాయాల నుంచి అంతరిక్షం వరకు విస్తరించిందని రాయబారి గోర్ అభివర్ణించారు. భారత ఆర్థిక వ్యవస్థపై తమకున్న అపారమైన విశ్వాసానికి ముంబై నగరంలోనే 500కు పైగా ప్రధాన అమెరికన్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించడమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా మాట్లాడుతూ అనేక కీలకమైన అంశాలపై భారత్, అమెరికా మధ్య అసాధారణమైన ఏకాభిప్రాయం ఉందని, రెండు దేశాల మధ్య సమన్వయం బలంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ ప్రకటన ఇరు దేశాల మధ్య బలపడుతున్న ఆర్థిక, వ్యూహాత్మక భాగస్వామ్యానికి అద్దం పడుతోంది.

ఛాతీలో నొప్పితోనే బుల్లెట్ తగిలిందని వైద్యులు చెప్పారు!

టైగర్‌ష్రాఫ్ కాల్పుల్లో గాయపడ్డ ఉమేష్ చౌహాన్

ముంబయి, అక్టోబరు 21: బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌ను వీడియో తీస్తూ ఓ అభిమాని తీవ్రంగా గాయపడిన ఘటనలో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాల్పుల శబ్దాన్ని మొదట కారు టైర్ పగిలిన శబ్దంగా పొరపడ్డానని, ఛాతీలో తీవ్రమైన నొప్పి వచ్చిన తర్వాత గానీ తనకు బుల్లెట్ తగిలిన విషయం గ్రహించలేక పోయానని బాధితుడు ఉమేశ్ చౌహాన్ తెలిపాడు. ఆదివారం సాయంత్రం ముంబైలోని జుహూలో ఒక ఫుట్‌బాల్ మైదానం నుంచి టైగర్ ష్రాఫ్ బయటకు వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉమేశ్ మాట్లాడుతూ కారులో ఉన్న టైగర్ ష్రాఫ్‌కు చాలా దగ్గరగా కిటికీ వద్ద నిల్చుని వీడియో రికార్డ్ చేస్తున్నాను. కారు గేటు దాటి బయటకు రాగానే పెద్ద శబ్దం వినిపించింది. టైర్ పగిలిందేమో అనుకున్నాను. కానీ, క్షణాల్లోనే నా ఛాతీలో భరించలేని నొప్పి మొదలైంది అని వివరించాడు. శ్వాస తీసుకోవడం కష్టమవడంతో కేకలు వేశానని, ఆ తర్వాత స్పృహ కోల్పోయానని చెప్పాడు. నాకు బుల్లెట్ తగిలినట్లు ఆసుపత్రికి వచ్చాకే తెలిసింది. అంతకుముందు గుండెపోటు వచ్చిందేమోనని భయపడ్డానని ఉమేశ్ పేర్కొన్నాడు. ప్రస్తుతం ఉమేశ్ పరేల్‌లోని కేఈఎం ఆసుపత్రి ఐసీయూలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. అతడి పరిస్థితి నిలకడగా ఉందని, బుల్లెట్ గుండెను గానీ, ఊపిరితిత్తులను గానీ తాకలేదని వైద్యులు తెలిపారు. మంగళవారం టైగర్ ష్రాఫ్ తల్లి ఆయేషా ష్రాఫ్, ఉమేశ్‌ను ఆసుపత్రిలో పరామర్శించి, అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఉమేశ్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతడికి భార్య, ఆరేళ్ల కుమారుడు ఉన్నారు. ప్రస్తుతం అతని భార్య గర్భవతి కావడంతో, అతడి ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితిపై కుటుంబం ఆందోళన చెందుతోంది. పుష్పా నర్సీ పార్క్ వద్ద జరిగిన ఈ కాల్పుల ఘటనలో బైక్‌పై వచ్చిన ముగ్గురు దుండగులు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో టైగర్ ష్రాఫ్ సురక్షితంగా బయటపడగా, అతని డ్రైవర్‌తో పాటు ఉమేష్ గాయపడ్డాడు.

హైకోర్టులో పిటిషన్ ఉపసంహరించుకున్న సిజెపి నేతలు

న్యూఢిల్లీ, అక్టోబరు 21: కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా తమ జ్యూడీషియల్ కస్టడీ పొడిగింపును సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం వెనక్కి తీసుకున్నారు. ప్రత్యామ్నాయ న్యాయపరమైన

మార్గాలు అందుబాటులో ఉండగా నేరుగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ధర్మాసనం ప్రశ్నించడంతో వారు ఈ నిర్ణయం తీసుకున్నారు.

టైగర్‌ష్రాఫ్‌పై కాల్పుల్లో ఇద్దరు యువతుల సహకారం!

ముంబయి, అక్టోబరు 21: బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ కారుపై జరిగిన కాల్పుల కేసులో ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ మరో నలుగురిని అరెస్ట్ చేసింది. అరెస్టయిన వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. వీరంతా కాల్పులకు ఉపయోగించిన ఆయుధాన్ని సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధాలున్న కాలిఫోర్నియాకు చెందిన అనిల్ పండిట్ ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హరియాణాకు చెందిన కునాల్ (21), సుమిత్ (19) అనే యువకులతో పాటు ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాధ (23), బబిత (23) అనే యువతులను అక్టోబర్ 20న అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల బెయిల్‌పై విడుదలైన కునాల్, ఒక స్నేహితుడి ద్వారా అనిల్ పండిట్‌తో పరిచయం పెంచుకున్నాడు. ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్ ద్వారా వీరిద్దరూ మాట్లాడుకునేవారు. పండిట్ సూచనలతో కునాల్ అమృత్‌సర్ నుంచి ఒక పిస్టల్, 20 రౌండ్ల బుల్లెట్లను సేకరించాడు. సుమారు రెండు నెలల క్రితం రాధతో పరిచయం పెంచుకుని, తన కార్యకలాపాల గురించి చెప్పి, ఆయుధాన్ని ముంబైకి తీసుకెళ్లేందుకు ఆమెను ఒప్పించాడు. ఈనెల 15న కునాల్ రాధ, బబితలను న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌కు తీసుకెళ్లాడు. రాధ బ్యాగులో పిస్టల్‌ను దాచి, ఇద్దరినీ రైలులో ముంబైకి పంపాడు. 17న దాదర్‌లో దిగిన రాధ, బబిత ఒక హోటల్‌లో గది తీసుకున్నారు. అదే రోజు ఉదయం 11 గంటలకు ఒక బాలుడు హోటల్ సమీపంలో రాధ నుంచి ఆయుధం ఉన్న బ్యాగ్‌ను తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ మరుసటి రోజు సాయంత్రం జుహూలో టైగర్ ష్రాఫ్ కారుపై కాల్పులు జరిగాయి. కాల్పుల తర్వాత పండిట్ మళ్లీ కునాల్‌ను సంప్రదించి, షూటర్లు ముంబైలో చిక్కుకున్నారని, వారిని తప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని కోరాడు. రాధ, బబిత ఈనెల 18న దాదర్‌హరిద్వార్ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. 20న ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో అరెస్ట్ చేశారు.

ఎపిలో నామినేషన్ల సెగలు

ఉద్రిక్తత నడుమ ఎంపిటిసి, జడ్పీటిసి నామినేషన్ల స్వీకరణ

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, కాసు మహేశ్వర్ రెడ్డి సహా పలువురు వైసిపి నేతల గృహ నిర్బంధం

మార్కాపురం బేస్తవారిపేటలో నామినేషన్ పత్రాలు చించివేత

పులివెందులలో ఆయిల్‌మిల్లు, లారీలకు నిప్పు

పలుచోట్ల రెచ్చిపోయిన అధికార, ప్రతిపక్ష వర్గాలు

అమరావతి,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి: ఎపిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భయానక పరిస్థితులు నెలకుంటున్నాయి.పుర పాలక ఎన్నికలో రేగిన రాజకీయ రగడ హింసాత్మక మారింది.తాజాగా రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలకు బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలి రోజు మందకొడిగా నామినేషన్లు దాఖలైనట్లు సమాచారం.మండల పరిషత్, జిల్లా పరిషత్ ఆఫీసుల్లో నామినేషన్లు స్వీకరిస్తున్నారు. నామినేషన్లు ప్రారంభమైన తొలి రోజే ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. పలు జిల్లాల్లో నామినేషన్ కేంద్రాల వద్ద గొడవలు, తోపులాటలు జరిగాయి. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్లలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.వైసిపి కీలక నేతలను పోలీసులు గృహనిర్బంధం చేసారు.టిడిపి,వైసిపి వర్గాలు నడుమ తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. రొంపిచర్ల ఎంపిటిసి ఎన్నికలకు నామినేషన్ వేసేందుకు నిబంధనలకు విరుద్ధంగా వచ్చారని నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి 300 మందితో రావడంతో పోలీసులు అడ్డుకున్నారు. నామినేషన్ కార్యాలయం వద్దకు అంతమందికి అనుమతి లేదని, ఘర్షణలు జరిగే అవకాశం ఉందని, వెళ్లిపోవాలని సూచించారు. అయితే తమ వాళ్లతో నామినేషన్లు వేయించాకే ఇక్కడి నుంచి వెళ్లతానని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో వైఎస్సార్సీ నేతల్ని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా వారు దాడికి దిగారు. వైఎస్సార్సీ శ్రేణులు ఈ ఘటనపై ఆందోళనకు దిగడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈఘటనలో నరసరావుపేట గ్రామీణ సీఐకు స్వల్పగాయాలయ్యాయి. అలానే నరసరావుపేటలో జడ్పీటిసి వైఎస్సార్సీ అభ్యర్థి భర్తపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. పిడుగురాళ్ల జడ్పీటిసి వైఎస్సార్సీ అభ్యర్థిగా నామినేషన్‌మపత్రాలు సమర్పించేందుకు భారతి, ఆమె భర్త లక్ష్మారెడ్డి నామినేషన్ కేంద్రానికి రాగా గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. తిరుపతి జిల్లాలోని రైల్వే కోడూరులో ఎంపిటిసి నామినేషన్ల వేళ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఉదయం నామినేషన్లు వేసేందుకు వచ్చిన తమని కూటమి నేతలు అడ్డుకున్నారంటూ వైఎస్సార్సీ నాయకులు ఆరోపించారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు వైఎస్సార్సీ దిగి పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు ఇరువర్గాలను చెదరగొట్టారు. అయితే వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకుని వైఎస్సార్సీ నేతలకు అడ్డంకులు సృష్టిస్తున్నారంటూ ఆరోపించారు. రైల్వే కోడూరు



బుధవారం శ్రీకాళహస్తిలో రోడ్డుపై బైఠాయించిన వైసిపి నాయకులు, కార్యకర్తలు

ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.

శ్రీకాళహస్తిలో ఉద్రిక్తత

శ్రీకాళహస్తిలో పరిషత్ నామినేషన్ల దాఖలు మొదటిరోజు ఉద్రిక్తత నెలకొంది. వైఎస్సార్సీపీ కార్యకర్త బైక్‌కు కొందరు వ్యక్తులు నిప్పంటించారు. మార్కాపురం జిల్లాలోని బేస్తవారిపేట ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైఎస్సార్సీపీ ఎంపీపీ అభ్యర్థి గంగయ్య హైకోర్టు రిట్ పిటిషన్ పత్రాలను టిడిపి నాయకులు చించేశారు. దీంతో ఆ ప్రాంతంలో వైఎస్సార్సీ, టిడిపి నేతల మధ్య ఘర్షణ నెలకొంది. నామినేషన్ పత్రాలు అనుకొని టీడీపీ నాయకులు హైకోర్టు రిట్ పిటిషన్ పత్రాలు చించేశారని ఆరోపిస్తున్నారు.ఓటర్ లిస్టులో తన పేరు లేకపోవడంతో వైఎస్సార్సీపీ ఎంపిపి అభ్యర్థి గంగయ్య హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. గంగయ్యకు ఓటు హక్కు కల్పించాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. అందుకు సంబంధించిన పత్రాలను అధికారులకు సమర్పించేందుకు వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలంలో ఎంపిటిసి నామినేషన్ల సందర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. టిడిపి, వైఎస్సార్సీ వర్గాల మధ్య వివాదం తోపులాటకు దారితీసింది.

తోపుదుర్తి గ్రామంలో వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి అరెస్ట్

ఉమ్మడి అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సత్యసాయి జిల్లా సీకే.పల్లి మండలం మేడాపురం గ్రామంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు శేఖర్ రెడ్డిని సీకే పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. కడప జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల వేళ పలుచోట్ల ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఎంపీ అవినాష్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి సహా వైఎస్సార్సీ శ్రేణులు గుంపుగా నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అదే సమయంలో పోలీసు భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులను నామినేషన్ కేంద్రానికి తీసుకెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు వారిపై రాళ్లు విసిరారు. వైఎస్సార్సీపీ శ్రేణులు వారిపై తిరిగి రాళ్లు విసరటంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. పోరుమామిళ్లలో వైఎస్సార్సీపీ నాయకుడు

బుధవారం కడపలో జిల్లాపరిషత్ కార్యాలయం వద్ద పోలీసులతో ఆందోళనకారుల వాగ్వాదం

కల్లూరి రమణారెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధ, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని గృహ నిర్బంధం చేశారు. వేంపల్లిలో వైఎస్సార్సీపీ నాయకుడు సతీష్ రెడ్డి సహా చక్రాయపేట, అట్లూరు, బి.కోడూరు, బద్వేలు, ప్రొద్దుటూరు తదితర మండలాల్లో పలువురు వైఎస్సార్సీపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు.వేంపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్సీ కార్యకర్తలు, నాయకుల కోసం తయారు చేస్తున్న భోజనాలను టిడిపి శ్రేణులు ధ్వంసం చేశారు.

పులివెందుల్లో ఆయిల్‌మిల్లు,లారీలకు నిప్పు

పులివెందులలోని రుషి స్కూల్ వెనక శ్రీరాములు అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని, లక్ష్మీ థియేటర్ సమీపంలో ఉన్న ఆయిల్ మిల్లును గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. అర్ధరాత్రి పులివెందులలో గుర్తు తెలియని వ్యక్తులు లారీకి నిప్పు పెట్టారు.తిరుపతి జిల్లాలోని రైల్వే కోడూరులో ఎంపీటీసీ నామినేషన్ల వేళ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఉదయం నామినేషన్లు వేసేందుకు వచ్చిన తమని కూటమి నేతలు అడ్డుకున్నారంటూ వైఎస్సార్సీ నాయకులు ఆరోపించారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకుని వైఎస్సార్సీ నేతలకు అడ్డంకులు సృష్టిస్తున్నారంటూ ఆరోపించారు. రైల్వే కోడూరు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. శ్రీకాళహస్తిలో పరిషత్ నామినేషన్ల దాఖలు మొదటిరోజు ఉద్రిక్తత నెలకొంది. వైఎస్సార్సీపీ కార్యకర్త బైక్‌కు కొందరు వ్యక్తులు నిప్పంటించారు. కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం ముందు ఉద్రిక్తత చోటు చేసుకుంది.

మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి ని గృహనిర్బంధం చేసిన పోలీసులు

గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్‌రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. అర్ధరాత్రి పిడుగురాళ్ల వైఎస్సార్సీ కార్యాలయంలో మహేశ్‌రెడ్డిని అరెస్టు చేసి, నరసరావుపేటలోని ఆయన నివాసానికి తరలించారు. నేడు ఎంపిటిసి, జడ్పీటిసి నామినేషన్ల దృష్ట్యా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఇదే కారణంతోను,హింసను ప్రేరేపిస్తున్నారంటూ ప్రభుత్వ మాజీ చీప్‌విప్,వైకాంగ్రెస్ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసారు.

నేడు కొడంగల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: కొడంగల్‌లో స్థానికులు, ముఖ్య నాయకులకు దసరా శుభాకాంక్షలు తెలిపేందుకు అందుబాటులో ఉండాలని సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించుకున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు మైసూరు నుంచి హైదరాబాద్ చేరుకోనున్న సీఎం బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా రవీంద్ర భారతిలో 'శ్రీ పండుగ సాయన్న ముదిరాజ్" జయంతి' కార్యక్రమానికి హాజరుకానున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణానికి సిఎం చేరుకోనున్నారు. సాయంత్రం 4 గంటలకు కొడంగల్ నుంచి బయలుదేరి తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు.

కేన్స్ సెమికాన్‌తో వాధ్వానీ ఐఐటి హెచ్ ఒప్పందం

హైదరాబాద్,అక్టోబరు21,ప్రభాతవార్త: ప్రపంచంలోని టాప్ 10 సెమీకండక్టర్ సంస్థలలో ఏడింటికి ఇప్పటికే ఆతిథ్యం ఇస్తూ, చిప్ డిజైన్ నియామకాలలో బెంగళూరును గమిస్తున్న హైదరాబాద్, భారత దేశ ప్రధాన సెమీకండక్టర్ డిజైన్ కేంద్రంగా ఆవిర్భవించే దిశగా పయనిస్తోంది. దీనిని ముందుకు తీసుకెళ్లడానికి, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐటీహెచ్) తన విద్వానీ ఇన్నోవేషన్ నెట్వర్క్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డబ్లుయఐఎన్ సిఓఇ) ద్వారా, తాజాగా గుజరాత్లోని కేన్స్ సెమికాన్‌తో రెండేళ్ల అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

24, 25న ప్రధాని మోడీ వారణాసి, కేదార్‌నాథ్ పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబరు 21: ప్రధానమంత్రి నరేంద్ర మోడీఈనెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు వారణాసి, కేదార్‌నాథ్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పారిశ్రామిక, ప్రజా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులకు సంబంధించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం ఉత్తరప్రదేశ్‌లోని తన లోక్‌సభ నియోజకవర్గమైన వారణాసిలో పర్యటించిన అనంతరం ప్రధాని

భాగ్యశ్రీ, రాజమణి, ప్రీతికి
త్రిబుల్ రజతం
రవికి కాంస్యం

నగోయా: ఐచినగోయా 2026 ఆసియా పారా క్రీడల్లో బుధవారం భారత క్రీడాకారిణి భాగ్యశ్రీ జాదవ్ మహిళల షాట్‌పుట్ ఎఫ్34 ఈవెంట్‌లో 8.19 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ త్రోను నమోదు చేసి రజత పతకాన్ని గెలుచుకుంది. భాగ్యశ్రీ తన రెండవ ప్రయత్నంలో 8.14 మీటర్లు నమోదు చేసి, మూడవ ప్రయత్నంలో తన అత్యుత్తమ మార్కును సాధించింది. అలాగే కస్తూరి రాజమణి మహిళల 67 కేజీల విభాగంలో 108 కేజీల అత్యుత్తమ లిఫ్ట్‌తో రజత పతకం గెలుచుకోవడంతో ఆసియా పారా క్రీడలలో భారతదేశ పారా పవర్‌లిఫ్టింగ్ ప్రచారానికి మరో ఊతం లభించింది. రాజమణి తన ప్రదర్శనను క్రమంగా మెరుగుపరుచుకుంటూ, తొలి ప్రయత్నంలో 103 కేజీలను విజయవంతంగా ఎత్తి, రెండవ ప్రయత్నంలో దానిని 106 కేజీలకు పెంచుకుంది. ఆ తర్వాత తన చివరి ప్రయత్నంలో 108 కేజీలను అధిగమించి పోడియంపై తన స్థానాన్ని సురక్షితం చేసుకుంది. ఇక మహిళల 100 మీటర్ల టి35 ఈవెంట్‌లో భారత పారా అథ్లెట్ ప్రీతి పాల్ రజత పతకాన్ని కైవసం చేసుకుంది. అంతకు ముందు మహిళల 200 మీటర్ల టి35 ఈవెంట్‌లో గెలుచుకున్న రజత పతకానికి అదనంగా, ప్రీతి 29.53 సెకన్ల సమయంతో రజత పతకాన్ని కైవసం చేసుకుంది. పురుషుల షాట్‌పుట్ ఎఫ్40 ఈవెంట్‌లో 10.02 మీటర్ల అత్యుత్తమ త్రో నమోదు చేసి, భారత క్రీడాకారుడు రవి రోంగాలి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. రొంగాలి తొలి ప్రయత్నంలో 9.21 మీటర్లు విసిరి, రెండవ ప్రయత్నంలో దాన్ని మెరుగుపరిచి పోడియం స్థానాన్ని దక్కించుకున్నాడు. తన మూడవ, ప్రయత్నంలో ఫౌల్ నమోదు చేయగా, నాలుగవ ప్రయత్నంలో 9.95 మీటర్లు, ఐదవ ప్రయత్నంలో 9.63 మీటర్లు నమోదు చేశాడు. అతని చివరి ప్రయత్నం కూడా ఫౌల్‌గా పరిగణించబడింది.

దిలీప్, సిమ్రాన్‌కు
డబుల్ స్వర్ణం
బాసిల్‌కు రజతం, ప్రణయ్, సుఖ్‌చైన్‌కు కాంస్యం

నగోయా: బుధవారం జరిగిన ఆసియా పారా గేమ్స్‌లో పారా అథ్లెటిక్స్‌లో భారత్ చిరస్మరణీయ స్థానాలను కైవసం చేసుకుంది. భారత పారా స్ప్రింటర్ సిమ్రాన్ శర్మ పారా గేమ్స్‌లో తన రెండవ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోగా, పురుషుల 100 మీటర్ల టి47 ఫైనల్‌లో దిలీప్ గావిత్ మహాదు స్వర్ణం, మహమ్మద్ బాసిల్ మోర్సింగనకాతి రజతం, 100మీ టి64 విభాగంలో ప్రణవ్ దేశాయ్ కాంస్యం, పురుషుల జావెలిన్ త్రో నీ55లో సుఖ్‌చైన్ కాంస్యం సాధించారు. ఇక మహిళల 100 మీటర్ల టి12 ఫైనల్‌లో 12.02 సెకన్ల గేమ్స్ రికార్డు సమయంలో సిమ్రాన్ విజయం సాధించింది. టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ మద్దతుతో, సిమ్రాన్ హీట్స్‌లో తాను నెలకొల్పిన 12.13 సెకన్ల గేమ్స్ రికార్డును మెరుగుపరిచి టైటిల్‌ను కైవసం చేసుకుంది. అలాగే పురుషుల 100 మీటర్ల టి46 ఫైనల్‌లో దిలీప్ గావిత్ 10.69 సెకన్ల సమయంతో స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, టి47లో పోటీపడిన బాసిల్ 10.72 సెకన్లతో కొత్త గేమ్స్ రికార్డును నెలకొల్పాడు. ఇక పురుషుల 100 మీటర్ల టి64 ఈవెంట్‌లో 11.96 సెకన్ల సమయంతో కాంస్య పతకాన్ని గెలుచుకుని పోడియంపై స్థానం సంపాదించాడు. అలాగే పురుషుల జావెలిన్ త్రో ఎఫ్55 ఈవెంట్‌లో భారత పారా అథ్లెట్ సుఖ్‌చైన్ 29.94 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసి కాంస్యాన్ని సాధించాడు. పోడియం స్థానాన్ని దక్కించుకోవడానికి సుఖ్‌చైన్ తన మూడవ ప్రయత్నంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. అతను 27.35 మీటర్ల త్రోతో ప్రారంభించి, ఆ తర్వాత 27.84 మీటర్లు, 27.56 మీటర్లు, 29.06 మీటర్లు. 27.22 మీటర్ల ప్రయత్నాలు చేసి చివరకు తన అత్యుత్తమ దూరమైన 29.94 మీటర్లతో ముగించాడు.

సచిన్‌కు స్వర్ణం
యాసర్‌కు రజతం, పర్విన్‌కు కాంస్యం

నగోయా: బుధవారం జరిగిన ఆసియా పారా గేమ్స్‌లో పురుషుల షాట్‌పుట్ ఎఫ్46 ఈవెంట్‌లో భారత్ అథ్లెట్ సచిన్ సర్జేరావ్ ఖిలారి గేమ్స్ రికార్డుతో స్వర్ణం సాధించాడు. పారిస్ పారాలింపిక్స్‌లో రజత పతక విజేత అయిన ఖిలారి, చైనాలో జరిగిన గత పారాలింపిక్స్‌లో తాను గెలుచుకున్న స్వర్ణాన్ని నిలబెట్టుకున్నాడు.

అతను తన ఆరవ మరియు చివరి ప్రయత్నంలో 15.87 మీటర్ల అత్యుత్తమ త్రో చేసి, కొత్త గేమ్స్ రికార్డును నెలకొల్పి మునుపటి రికార్డు 15.67 మీటర్లు అధిగమించాడు. అలాగే మహ్మద్ యాసర్ మూడవ రౌండ్‌లో 15.06 మీటర్ల త్రోతో రజత పతకాన్ని గెలుచుకోగా, పర్వీన్ 14.94 మీటర్లతో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించాడు.

టాలెంట్ ఉన్నా లక్ లేదు
భారీ స్కోర్లు, ఫాస్టెస్ట్ బౌలింగ్ చేసినా ఛాన్స్‌లేని ప్లేయర్స్

న్యూఢిల్లీ: క్రికెట్‌లోలో అద్భుతమైన ఆరంభం, భారీ స్కోర్లు, ఫాస్టెస్ట్ బౌలింగ్ తో వార్తల్లో నిలిచిన ఆటగాళ్లు చాలామందే ఉన్నారు. అయితే జట్టులో పోటీ, అవకాశాల కొరత, ఫామ్, గాయాలు వంటి కారణాలతో కొందరి కెరీర్‌లో అవకాశాలు రాక ఆటకు దూరమవుతున్నారు. అటువంటి వారిలో భారత బ్యాటర్ కేఎల్ రాహుల్ ఉన్నాడు. అతడికి మూడు ఫార్మాట్లలోనూ ఆడిన అనుభవం ఉంది. అద్భుతమైన షాట్లు ఆడగల సామర్థ్యం, ఒత్తిడిలో బ్యాటింగ్ చేయగల నైపుణ్యం రాహుల్ ప్రత్యేకతలు.

టెస్టులు, వన్డేలు, టీ20ల్లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడటంతో పాటు, అవసరమైనప్పుడు వికెట్‌కీపర్‌గా కూడా బాధ్యతలు చేపట్టాడు. అయితే గాయాలు, ఫామ్‌లో మార్పులు, జట్టులో స్థానాల కోసం పోటీ అతడి కెరీర్‌లో సవాళ్లుగా మారాయి. కొన్నిసార్లు ఓపెనర్‌గా, మరికొన్నిసార్లు మధ్య వరుసలో బ్యాటర్‌గా ఆడాల్సి వచ్చింది. దీంతో ప్రతి ఫార్మాట్‌లో తన స్థానాన్ని స్థిరపరచుకోవడం అంత సులభం కాలేదు. అయినప్పటికీ రాహుల్ కీలక మ్యాచ్‌ల్లో మంచి ఇన్నింగ్స్‌లు ఆడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలాగే భారత యువ బ్యాటర్ పృథ్వీ షా తన టెస్టు అరంగేట్రంలోనే సెంచరీ చేసి క్రికెట్ ప్రపంచాన్ని ఆకట్టుకున్నాడు. 2018లో వెస్టిండీస్‌పై తొలి టెస్టులోనే శతకం బాదడంతో అతడిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దూకుడైన బ్యాటింగ్, వేగంగా పరుగులు సాధించే సామర్థ్యం అతడిని ప్రత్యేకంగా నిలిపాయి. చిన్న వయసులోనే భారత జట్టులో చోటు దక్కించుకోవడంతో భవిష్యత్తులో కీలక ఆటగాడిగా ఎదుగుతాడని అభిమానులు భావించారు. అయితే ఆ తర్వాత ఫామ్‌లో హెచ్చుతగ్గులు, ఫిట్‌నెస్‌కు సంబంధించిన ప్రశ్నలు, జట్టులో తీవ్ర పోటీ అతడి అవకాశాలను ప్రభావితం చేశాయి.

భారత జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకోలేకపోయాడు. ఇక భారత ఫాస్ట్ బౌలర్ ఉమ్రాన్ మాలిక్ తన వేగంతో ఒక్కసారిగా క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షించాడు. గంటకు 150 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు వేయగల సామర్థ్యం అతడిని ప్రత్యేకంగా నిలిపింది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడుతూ 2022 సీజన్‌లో 22 వికెట్లు పడగొట్టాడు. దీంతో భారత జట్టులోనూ చోటు దక్కించుకున్నాడు. అతడి వేగాన్ని చూసి అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. అయితే జట్టులో క్రమం తప్పకుండా అవకాశాలు దక్కడం కష్టమైంది.

సింధు గెలుపు
ఫ్రెంచ్ ఓపెన్‌లో ఉన్నతి నిష్క్రమణ

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ 2026లో భారత్ షట్లర్లు పివి సింధు గెలుపొందగా, ఉన్నతి హుడా ఓటమిచెందింది. సింధు 63 నిమిషాల పాటు బుధవారం జరిగిన ఉత్కంఠభరితమైన పోరులో థాయిలాండ్‌కు చెందిన సుపానిడా కటేథాంగ్‌ను 21-14, 8-21, 23-21 తేడాతో ఓడించింది. సింధు తొలి గేమ్‌ను 21-14తో గెలుచుకుంది. కానీ, కేటెథాంగ్ పట్టు సాధించడంతో రెండో గేమ్‌లో ఆమె ఇబ్బంది పడింది. థాయ్ షట్లర్ ఆ గేమ్‌ను 21-8తో సునాయాసంగా గెలుచుకుని నిర్ణయాత్మక గేమ్‌కు దారితీసింది. ఫైనల్ గేమ్‌లో సింధు 13-6 ఆధిక్యాన్ని సాధించింది. అయితే, కేటెథాంగ్ స్కోరును 19-19తో సమం చేసింది. ఆమె 20-20తో మరోసారి స్కోరును సమం చేసినప్పటికీ, సింధు సంయమనాన్ని కోల్పోకుండా, 23-21 తేడాతో గెలిచి తదుపరి రౌండ్‌కు చేరుకుంది. కాగా మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో ఉన్నతి హుడా జపాన్‌కు చెందిన రికో చేతిలో 18-21, 21-12, 17-21 తేడాతో ఓటమిపాలైంది. 21 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో తొలి గేమ్‌లో ఉన్నతి 18-21 తేడాతో వెనుకబడింది. కానీ రెండో గేమ్‌లో బలంగా పుంజుకుంది. విరామ సమయానికి 11-6 ఆధిక్యంలోకి దూసుకెళ్లిన ఉన్నతి తన ఆధిక్యాన్ని 16-8కి పెంచుకుని, గేమ్‌ను 21-12 తేడాతో కైవసం చేసుకుని నిర్ణయాత్మక గేమ్‌కు దారితీసింది. మూడవ గేమ్ ప్రారంభంలో హోరాహోరీగా సాగింది, ఆ తర్వాత గుంజి పైచేయి సాధించి 18-12 ఆధిక్యాన్ని సంపాదించింది. ఆ జపనీస్ షట్లర్ తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుని గేమ్‌ను 21-17తో ముగించి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. ఉన్నతితో పాటు, సత్విక్‌చిరాగ్, త్రీసాజాలీ, గాయత్రి గోపీచంద్ కూడా ఓటమిపాలై టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు.

భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం..
జియో మెగా ఐపిఒ
ఆరువారాల గరిష్టానికి భారత్ రూపాయి

న్యూఢిల్లీ, అక్టోబరు 21: దేశీయస్టాక్ మార్కెట్లు ఒత్తిడిని ఎదుర్కొన్న రోజు భారత రూపాయి మాత్రం ర్యాలీ తీసింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 46 పైసలు (0.48 శాతం) పెరిగి, 94.45 వద్ద ముగిసింది. బుధవారం కరెన్సీ మార్కెట్ల తర్వాత వెల్లడయి డేటాప్రకారం దాదాపు ఆరువారాల్లో రూపాయికి ఇదే అత్యుత్తమ ముగింపు. గత సెప్టెంబరు 4న రూపాయి 94.43 వద్ద ముగిసింది. ఆ తర్వాత ఇదే బలమైన ముగింపు కావడం గమనార్హం. అంతకుముందు వరుసగా ఆరు సెషన్లపాటు లాభపడిన రూపాయి, ఒకరోజు విరామంలో రెండు పైసలు నష్టపోయింది. తాజాగా మళ్లీ పుంజుకోవడం గమనార్హం. ఈ నెల ప్రారంభంలో రూపాయి విలువ రికార్డు కనిష్ఠ స్థాయిలకు చేరువై, 97 స్థాయిలకు దగ్గరగా కదలాడిన నేపథ్యంలో తాజా కోలుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారు కావడానికి ఇరు దేశాలు దగ్గరగా ఉన్నాయన్న సంకేతాలు మార్కెట్ సెంటిమెంట్‌ను మెరుగుపరిచాయి. ఈ ఒప్పందం రూపాయి విలువకు కీలకంగా మారింది. భారత చరిత్రలోనే అతిపెద్దదిగా పేర్కొంటున్న జియో ప్లాట్‌ఫామ్స్ 3.1 బిలియన్ డాలర్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)లోకి విదేశీ పెట్టుబడులు రావడం కూడా రూపాయికి మద్దతునిచ్చింది. జియో ఐపిఒతో సంబంధం ఉన్న విదేశీ డాలర్ల పెట్టుబడులు, భారత రిజర్వ్ బ్యాంక్ మద్దతు రూపాయి బలపడటానికి ప్రధాన కారణాలని ఛాయిస్ బ్రోకింగ్‌కు చెందిన కమోడిటీ, కరెన్సీ విశ్లేషకుడు అమీర్ మక్డా తెలిపారు. ఈ నెల ప్రారంభంలో ఆర్‌బిఐ ప్రకటించిన చర్యలు రూపాయి కోలుకోవడానికి పునాది వేశాయి. 2013 నాటి కరెన్సీ సంక్షోభం తర్వాత రూపాయికి మద్దతుగా కేంద్ర బ్యాంకు తీసుకున్న అత్యంత బలమైన చర్యల్లో ఇవి ఒకటిగా నిలిచాయి. ప్రభుత్వ రంగ చమురు సంస్థల కోసం ప్రత్యేక డాలర్ విండోఏర్పాటు, డాక్యుమెంటేషన్ నిబంధనలను కఠినతరం చేయడం, రద్దు చేసిన రూపాయి డెరివేటివ్ ఒప్పందాలను తిరిగి బుక్ చేసుకోవడంపై నిషేధం, కొత్తగా విదేశీ మారకపు రిస్క్ రిజర్వ్ ఏర్పాటు వంటి చర్యలను ఆర్‌బిఐ ప్రకటించింది. మరోవైపు ఆర్‌బిఐ నేరుగా మార్కెట్‌లో జోక్యం చేసుకుంది. కరెన్సీ మార్పిడులు క్రమబద్ధంగా జరిగేలా చూసేందుకు అవసర మైన అన్ని చర్యలూ తీసుకుంటామని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా హామీ ఇచ్చారు. కరెన్సీ డెరివే టివ్స్ మార్కెట్‌లో గణనీయమైన ఊహాజనిత కార్యకలాపాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఆరు ప్రధాన కరెన్సీలతో పోలిస్తే అమెరికా డాలర్ బలాన్ని సూచించే డాలర్ ఇండెక్స్ 0.06 శాతం పెరిగి 101.58 వద్ద ట్రేడయింది.

జియో ఐపిఒకు మెగా స్పందన
2.99 రెట్లు బిడ్ల దాఖలు

ముంబయి, అక్టోబరు 21: జియో ప్లాట్‌ఫామ్స్ మెగా ఐపిఒకు అనూహ్య స్పందన లభించింది. ఐపిఒ ప్రారంభం అయిన నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ పూర్తైంది. దాదాపు 100 నిమిషాల్లోనే వంద శాతం సబ్‌స్క్రైబ్ అయింది. అది కూడా 1.65 రెట్లు. ఇక సంస్థ ఉద్యోగుల కోసం కేటాయించిన ఎంప్లాయీ కోటా కూడా మొదటి రోజే పూర్తిగా వందశాతం సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకుంది.అర్హులైన సంస్థాగత ఇన్వెస్టర్ల కేటగిరీకూడా మూడు రెట్లు సబ్‌స్క్రైబ్ పూర్తైంది. ఎన్ఎస్ఇ డాటా ప్రకారం క్యూఐబి 3.77 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కోసం 30 శాతం కోటా కేటాయించగా సబ్‌స్క్రిప్షన్ పూర్తైంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కేటాయించిన 27 శాతం కోటా సబ్‌స్క్రిప్షన్ పూర్తైంది. 19,75,25,934 షేర్లకుగాను 23,27,13,888 బిడ్లు దాఖలయ్యాయి. మొత్తం 2.99 రెట్లు బిడ్లు దాఖలయ్యాయి. మెగా ఐపిఒల్లో అత్యంత వేగంగా సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న ఇష్యూగా జియో ప్లాట్‌ఫామ్స్ నిలిచింది. ఇంతకుముందు ఇలాంటి మెగా ఐపిఒల్లో బజాజ్ ఫైనాన్స్ మొదటి రోజు మధ్యాహ్నం 2.00 గంటల వరకు సబ్‌స్క్రిప్షన్ పూర్తైంది. ఆ తర్వాత ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియాలో తొలిరోజు పూర్తయ్యే సరికి సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకుంది. ఈ రోజు మొదలైన జియో ఐపిఒ గడువు ఈనెల 23 వరకు ఉంది. దీని ద్వారా రూ.30,213 కోట్లు సమీకరించుకోవాలి అనుకుంది. ఇంతకుముందు అతిపెద్ద మెగా ఐపిఒ హ్యుండాయ్ మోటార్ ఇండియా సంస్థ 2024లో రూ. 27,870 కోట్లు సమీకరించింది.

స్టాక్ మార్కెట్లకు వరుసగా రెండో రోజూ నష్టాలే
రూ.110 దాటిన బ్రెంట్ క్రూడ్ ధర

ముంబయి, అక్టోబరు 21: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం వరుసగా రెండో సెషన్‌లోనూ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం, భారీ వెయిటేజీ కలిగిన షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్, ఆటో రంగాల షేర్లు భారీగా నష్టపోగా ఐటీ, సిమెంట్ రంగాల షేర్లు మాత్రం మార్కెట్ బలహీన ధోరణికి భిన్నంగా లాభాల్లో ముగిశాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 110 డాలర్లను దాటడంతో భారత్ దిగుమతి బిల్లు, ద్రవ్యోల్బణం, కంపెనీల లాభాల మార్జిన్లపై ఆందోళనలు పెరిగాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 143.21 పాయింట్లు తగ్గి 73,709.69 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 సూచీ 77.60 పాయింట్లు క్షీణించి 22,811.35 వద్ద స్థిరపడింది. వరుసగా రెండు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 1.36 శాతం, నిఫ్టీ 1.45 శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్ 3.27 శాతం, యాక్సిస్ బ్యాంక్ 2.10 శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 0.71 శాతం చొప్పున నష్టపోయాయి. ఇవి సూచీ పతనానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ విభాగాల్లోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 సూచీ 1.39 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 సూచీ 2.26 శాతం చొప్పున పడిపోయాయి. ఎన్ఎస్ఇలో మొత్తం 608 షేర్లు లాభాల్లో ముగియగా, 2,988 షేర్లు నష్టపోయాయి. మరో 102 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. కమోడిటీ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ డిసెంబర్ 2026 ఫ్యూచర్స్ ధర 2.16 డాలర్లు పెరిగి బ్యారెల్‌కు 110.95 డాలర్లకు చేరింది. భారత ప్రభుత్వ 10 ఏళ్ల బెంచ్‌మార్క్ బాండ్ రాబడి 7.391 శాతం నుంచి 7.440 శాతానికి పెరిగింది. గత ముగింపుతో పోలిస్తే ఇది 0.66 శాతం అధికం. విదేశీ మారక మార్కెట్లో అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి స్వల్పంగా బలపడింది. గత ట్రేడింగ్ సెషన్‌లో 94.9125 వద్ద ముగిసిన రూపాయి, తాజా సెషన్‌లో 94.4375 స్థాయిలో ట్రేడయింది. ఎంసిఎక్స్‌లో 2026 డిసెంబర్ 4 డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ ధర 0.50 శాతంతగ్గి 10 గ్రాములకు రూ.1,45,780కు చేరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.58 శాతం పెరిగింది. ఇండియా సిమెంట్స్ 15.73 శాతం దూసుకెళ్లింది. వారీ రెన్యూవబుల్ టెక్నాలజీస్ 10.13 శాతం క్షీణించింది. బజాజ్ ఫైనాన్స్ 3.27 శాతం నష్టపోయింది. పిరమల్ ఫైనాన్స్ 2026 సెప్టెంబరు త్రైమాసికంలో బలమైన కన్సాలిడేటెడ్ పనితీరును ప్రకటించడంతో 3.66 శాతం పెరిగింది. ఎల్ అండ్ టి టెక్నాలజీ సర్వీసెస్ 10.54 శాతం ఎగబాకింది. ఎస్ఎంఎల్ మహీంద్రా 10 శాతం దిగువ సర్క్యూట్‌ను తాకింది. ట్రాన్స్‌రైల్ లైటింగ్ రూ.927 కోట్ల విలువైన కొత్త ఆర్డర్లను ప్రకటించిన అనంతరం 2.81 శాతం పెరిగింది. భారత్ పారెంటరల్స్ 2.34 శాతం లాభపడింది. ముడి చమురు ధరల పెరుగుదల, భారీ షేర్లలో అమ్మకాలు, ద్రవ్యోల్బణంపై ఆందోళనలు మార్కెట్‌ను ఒత్తిడిలోకి నెట్టాయి.

రూ. 200 కోట్ల విలువైన ట్రేడింగ్ ఖాతాలు ఫ్రీజ్ చేసిన ఇడి
ఆర్ఎం డ్రిప్, ఆర్ అండ్ బి డెనిమ్స్ మోసపూరిత ట్రేడింగ్
ఫిర్యాదులపై 6 నగరాల్లో 29 చోట్ల సోదాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 21: షేర్ల ధరలను కృత్రిమంగా పెంచి, ఆపై వాటిని విక్రయించి లాభాలు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పంప్ అండ్ డంప్ వ్యవహారంపై దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కీలక చర్యలు చేపట్టింది. సుమారు రూ. 200 కోట్ల విలువైన ట్రేడింగ్ ఖాతాలను స్తంభింపజేసినట్లు వెల్లడించింది. ఆర్ఎం డ్రిప్ అండ్ స్ప్రింక్లర్స్ సిస్టమ్స్ లిమిటెడ్, ఆర్‌అండ్‌బి డెనిమ్స్ లిమిటెడ్ కంపెనీల షేర్లకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో భాగంగా ఆరు నగరాల్లోని 29 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద ఈనెల16న అహ్మదా బాద్, ముంబై, కోల్‌కతా, సూరత్, భావ్‌నగర్, ఆనంద్ నగరాల్లో ఈ సోదాలు జరిగాయి. కంపెనీ కార్యాలయాలు, ప్రమో టర్లు, స్టాక్ బ్రోకర్లు, ఆర్థిక సహాయకులు, ప్రిఫరెన్షియల్ కేటాయింపులద్వారా షేర్లు పొందిన వారు, వాట్సాప్‌ద్వారా షేర్ సిఫార్సుల గ్రూపులు నిర్వహించినట్లు అనుమానిస్తున్న వ్యక్తుల ప్రాంగణాలను అధికారులు తనిఖీ చేశారు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) చేపట్టిన దర్యాప్తులో భాగంగా ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. పరస్పర సంబంధాలున్న కొన్ని సంస్థలు ప్రిఫరెన్షి యల్ కేటాయింపుల ద్వారా షేర్లను కొనుగోలు చేసి, అనంతరం సోషల్ మీడియా,మెసేజింగ్ యాప్‌లద్వారావాటిపై విస్తృత ప్రచారం చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈప్రచారంతో రిటైల్ పెట్టుబడి దారులను ఆకర్షించి, షేర్లకు డిమాండ్ పెరిగినతర్వాత తమవాటాలను విక్రయించినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. ఇడి వివరాల ప్రకారం, ఏప్రిల్ 2023నుంచి మార్చి 2024 మధ్యకాలంలో 3.5 కోట్లకు పైగా షేర్లు, కన్వర్టబుల్ వారెంట్లు జారీఅయ్యాయి. వాట్సాప్ గ్రూపులద్వారా కొనుగోలు సిఫార్సులు 'మల్టీబ్యాగర్ స్టాక్స్' వంటి పేర్లతో ఉన్న వాట్సాప్ గ్రూపుల్లో డిసెంబర్ 2025 నుంచి ఫిబ్రవరి 2026 మధ్య ఈరెండు కంపెనీలషేర్లను కొనుగోలు చేయాలంటూ రోజు వారీ సిఫార్సులుచేసినట్లు ఇడి తెలిపింది. గుజరాత్ లోని భావ్‌నగర్ కేంద్రంగా ఈ వాట్సాప్ గ్రూపులు నిర్వహించినట్లు అనుమానిస్తున్నారు. ఇతర వ్యక్తులపేర్లతో పొందిన సిమ్‌కార్డులను ఇందు కోసం వినియోగించినట్లు ఈడీ ఆరోపించింది.

ఒక్కరోజే 20శాతం పడిపోయిన ఇ-ముద్ర షేర్లు

ముంబయి, అక్టోబరు 21: డిజిటల్ సిగ్నేచర్స్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఐడెంటిటీ మేనేజ్‌మెంట్ రంగంలో భారత్‌లోనే ప్రముఖ సంస్థల్లో ఒకటిగా ఉన్న ఇ-ముద్ర కంపెనీ షేర్లు బుధవారం సెషన్‌లో భారీ పతనం అయ్యాయి. కిందటి సెషన్‌లో రూ. 540 వద్ద క్లోజ్ అయిన ఈ స్టాక్ ఇవాళ దాదాపు 4 శాతం వరకు నష్టంతో రూ. 520 వద్ద ఓపెన్ అవగా, కాసేపటికే 20 శాతం లోయర్ సర్క్యూట్ కొట్టి రూ. 432 వద్ద స్థిరపడింది. ఒక్కసారిగా ఇన్వెస్టర్లకు ఏమైందో తెలియలేదు కానీ ఇందులో షేర్లు కొన్నవారికి ఒక్కసారిగా భారీ నష్టాలువచ్చాయని చెప్పొచ్చు. కంపెనీ మార్కెట్ విలువ కూడా భారీగా తగ్గి రూ. 3.55 వేల కోట్లకు చేరుకుంది. స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 688.35 గా ఉండగా, కనిష్ఠ ధర రూ. 364.55 గా ఉంది. గత యేడాది కాలంగా ఈ స్టాక్ ఇన్వెస్టర్లకు నష్టాల్నేఇచ్చింది. కంపెనీలో ఒక్కసారిగా తీవ్రమైన సైబర్ సెక్యూరిటీ లోపం బయటపడటమే షేర్ల పతనానికి దారితీసింది. అవును ఇ-ముద్ర కంపెనీ జారీ చేసిన 9 ఇంటర్మీడియట్ డిజిటల్ సెక్యూరిటీ సర్టిఫికెట్లకు సంబంధించిన ప్రైవేట్ కీస్ చాలా బలహీనంగా ఉన్నాయని భద్రతా పరిశోధకులు గుర్తించారు. దీని వల్ల హ్యాకర్లు ఈజీగా నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి మోసాలకు పాల్పడే ప్రమాదం ఉందని రిపోర్ట్స్ వచ్చాయి.

భద్రతా లోపాన్ని గుర్తించిన వెంటనే గూగుల్, యాపిల్, క్లౌడ్‌ఫ్లేర్, మొజిల్లా వంటి ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజాలు తమ బ్రౌజర్లు తమ అప్లికేషన్లలో ఇ-ముద్రకు చెందిన పలు సర్టిఫికెట్లను బ్లాక్ చేశాయి. ఈ చర్యతో ఇన్వెస్టర్లలో ఒక్కసారిగా ఆందోళన పెరిగి షేర్లను భారీగా విక్రయించినట్లు తెలుస్తోంది. అయితే ఈఘటనపై ఇ-ముద్ర కంపెనీ స్పందిస్తూ తమ ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఎలాంటి హాని జరగలేదని, ఎలాంటి డేటా లీక్ కాలేదని స్పష్టం చేసింది. భారతదేశంలో తాము అందించే డిజిటల్ సిగ్నేచర్, ఇ-సైన్ వ్యాపారాలకు ఎలాంటి ముప్పు కూడా లేదని ఇది కేవలం గ్లోబల్ టీఎల్ఎస్ వ్యాపారానికి మాత్రమే పరిమితం అని క్లారిటీ ఇచ్చింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.